


వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 168 | ది. 05-09-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-

## ఏపీలో వరదల నష్టం అంచనాకు నిపుణుల బృందం ఏర్పాటు: అమిత్ షా

**ఢిల్లీ:** భారీ వర్షాలు, వరదలతో ఏపీలో నెలకొన్న పరిస్థితిపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వరద పరిస్థితిని కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తక్షణ సాయం కోసం సిఫారసులు చేసేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు 'ఎక్స్' వేదికగా తెలిపారు. కేంద్ర విపత్తు నిర్వహణ శాఖ అదనపు కార్యదర్శి సారథ్యంలో ఈరోజు నిపుణులతో కూడిన బృందాన్ని కేంద్ర హెూంశాఖ ఏర్పాటు చేయగా.. ఈ టీం వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి వరద నిర్వహణ, రిజర్వాయర్ నిర్వహణ, డ్యామ్ భద్రత తదితర అంశాలపై సిఫార్సులు చేస్తుందని పేర్కొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

■ అధైర్య పడవద్దు ముఖ్యమంత్రి భరోసా ■ బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి ధైర్యం చెప్పిన సీఎం ■ ప్రభుత్వం నుండి అందుతున్న సాయంపై బాధితులనే అడిగి తెలుసుకున్న చంద్రబాబు ■ ఆహారం, నీళ్లు, పాలు, పండ్లు తమకు అందాయని సీఎంకు తెలిపిన బాధితులులి ■ రేపటి నుండి నిత్యవసర సరుకులు అందిస్తామని, పరిస్థితులు చక్కదిద్దిన తరువాతే విజయవాడ నుండి కదులుతానని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా






**విజయవాడ : సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**వరద ప్రభావిత ప్రాంతాల్లో నాలుగవ రోజూ సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం విస్తృతంగా పర్యటించారు. బాధితుల ఇళ్ల వద్దకు నేరుగా వెళ్లి వారిని పలకరించి ధైర్యం చెప్పారు. ఇప్పటికీ తీవ్రత ఉన్న కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఉండటంతో జేసీబీపైనే తిరిగారు. కలెక్టర్లు, మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం కలెక్టరేట్ నుండి బయలుదేరి సింగ్ నగర్ ఫ్లై ఓవర్, జక్కంపూడి వెళ్లే మార్గం గుండా పైపుల రోడ్డు, వాంబే కాలనీల్లో పర్యటించారు. ఇందిరమ్మ కాలనీ వాసులను అడిగి ఇబ్బందులు తెలుసుకుకున్నారు. అక్కడి నుండి అజిత్ సింగ్ నగర్, జీఎం టవర్ వద్దకు చేరుకుని బాధితులతో మాట్లాడారు. పాలు, ఆహారం, నీళ్లు అందాయా అని బాధితులను అడగ్గా....ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం భోజనంతో పాటు పళ్లు అందాయని సీఎంకు తెలిపారు. ఇళ్లలో బురద చేరి ఇబ్బందులు పడుతున్నామని సీఎంతో మహిళలు చెప్పగా...ఫైర్ ఇంజన్లతో ఇళ్లన్నీ క్లీన్ చేయించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని భరోసా కల్పించేందుకే నాలుగు రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నాని తెలిపారు. రేపటి నుండి నిత్యవసర సరకులు కూడా అందిస్తామని, ప్రతి ఒక్కరినీ ఆదుకునే బాధ్యత తనదని చెప్పారు. జీఎం టవర్ వద్ద పలువురు వస్త్ర, షోరూం నిర్వహకులు కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. షాపుల్లో వస్త్రాలు, ఇతర సామాగ్రి అంతా పాడైపోయిందని, తాము అన్ని విధాలా నష్టపోయామని వాపోయారు. మిమ్మల్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతోనే ఇప్పటికే 23 బీమా సంస్థలతోనూ చర్చిస్తున్నామని, ఏ విధంగా ఆదుకోవాలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరిస్థితులన్నీ చక్కదిద్ది మీ అందరినీ మళ్లీ యధాస్థితికి తీసుకొచ్చాకే విజయవాడ నుండి తాను కదులుతానని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టండి

■ విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టండి
■ వరదల నేపథ్యంలో విద్యుత్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**హైదరాబాద్ : సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)** వరదల నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో స్పష్టం చేశారు. బుధవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ క్రమంలో అధికారులు, సిబ్బంది ఏ సమస్య వచ్చినా డిస్కాంట్ సీఎండీల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో సాహసోపేతంగా సిబ్బంది పనిచేసి గతంలో ఎన్నడూ లేని రీతిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు శరవేగంగా చేపట్టారని అభినందించారు. విద్యుత్ పునరుద్ధరణ సమయంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది భద్రత చర్యలు తీసుకొని పనిచేయాలని సూచించారు. భద్రతా చర్యల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించే రాదని అన్నారు. ప్రతి వినియోగదారుడి పైన ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సీఎండీలతో సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. వరదల మూలంగా విద్యుత్ సంస్థకు భారీ నష్టం ఏర్పడింది, నష్టం అంచనాలను స్పష్టంగా నమోదు చేసి వేగంగా నివేదిక రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో ఇంధన శాఖ సీఎం డి రోనాల్డ్ రోస్, జే ఎం డి శ్రీనివాస్, ఓ ఎస్ డీ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 400 పంచాయతీలకు నాలుగు కోట్ల విరాళం

■ వరదలో ముంపులో చిక్కుకున్న ప్రతీ పంచాయతీకి రూ.లక్ష వ్యక్తిగత విరాళం ■ నేరుగా పంచాయతీల ఖాతాల్లో జమ చేస్తాము ■ విపత్తు వేళ కూటమి ప్రభుత్వం పకడ్బందీగా పని చేస్తోంది ■ ముఖ్యమంత్రి జేసీబీ ఎక్కి మరీ విపత్తు ప్రాంతంలోకి వెళ్తున్నారు ■ బుడమేరు ఆక్రమణలే బెజవాడకు శాపం ■ కేంద్ర అటవీశాఖ శాటిలైట్ పర్యవేక్షణ తరహాలో నదీ పరివాహక ఆక్రమణల గుర్తింపునకు ఆలోచన చేస్తాం ■ పంచాయతీరాజ్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ అనంతరం విలేకరుల సమావేశంలో ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్

**విజయవాడ, సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**'అనుకోని ప్రకృతి విపత్తు వరదల రూపంలో ఆరు జిల్లాల్లో, ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాపై విరుచుకుపడిన వేళ కూటమి ప్రభుత్వం బలంగా పని చేసింది. వరద బాధితులకు భరోసా ఇచ్చేలా యంత్రాంగం కదిలింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ, ఎన్నో సవాళ్లు పాలనలో కనిపిస్తున్నా సమర్థంగా యంత్రాంగాన్ని నడపడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమ'ని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చంద్రబాబు అనుభవం, పాలనలోని మెలకువలు ఈ విపత్తును ఎదుర్కోవడంలో బాగా పని చేశాయన్నారు. బుడమేరు డ్రైయిన్ విపత్తే విజయవాడకు ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగులు వంకలు వాటి సహజ సిద్ధగమనానికి విరుద్ధంగా మానవ నివాసాలు వెలుస్తుండడం వల్లే పరిస్థితి తీవ్రంగా మారుతోందని చెప్పారు. బుధవారం పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్రంలోని పంచాయతీరాజ్ అధికారులు, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల అధికారులు, సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వరదల వేళ పంచాయతీరాజ్ సిబ్బంది పనితీరు, క్షేత్ర స్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాన్ని టెలీకాన్ఫరెన్స్ లో వివరించారు. వరదల వేళ అంకితభావంతో ప్రజలకు సేవలందించాలని పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా విభాగం సిబ్బందికి సూచించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "బుడమేరును ఆక్రమించి దాని సహజ స్వరూపాన్ని పూర్తిగా నాశనం చేసిన నిర్మాణాల వల్లనే విజయవాడకు వరద విపత్తు వచ్చిందన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు, డ్రైయిన్లు, వాగులు, వంకలు, చెరువుల్ని ఆక్రమించి ఇష్టానుసారం లే అవుట్లు వేయడం, ఇళ్లు నిర్మాణం చేయడం వల్ల చిన్నపాటి వర్షాలకు కూడా పెద్ద నష్టం తప్పడం లేదన్నారు. ఇది ఏ ఒక్కరి తప్పో, ఏ ప్రభుత్వం తప్పో అని చెప్పనని, గత కొంత కాలంగా ఈ ఆక్రమణలు సాగుతూనే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో కనీసం దీనిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు.

**విమర్శలకు ఇది సమయం కాదు.. కలిసి పని చేద్దాం రండి..**

74 ఏళ్ల వయసులో మూడు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు వరద బాధితులను ఆదుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తుంటే ఆయన శ్రమను గుర్తించకుండా గత ప్రభుత్వ నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేయడం సరికాదన్నారు. వరద నీటిలో దిగి, ప్రొక్లైనర్లు ఎక్కి, బోట్లలో బాధితుల వద్దకు వెళ్తున్నారని, ఇది విమర్శలు చేసే సమయం కాదన్నారు. వరదల్లో చిక్కుకున్న వారి కోసం అందరూ నిద్రాహారాలు మాని కష్టపడుతున్నారన్నారు. ప్రజలకు వచ్చిన సమస్య ఏదైనా రాజకీయాలకు అతీతంగా స్పందించాలన్నారు. గత ప్రభుత్వ నాయకులు కూడా అనవసరమైన విమర్శలు మానుకుని సహాయక చర్యల్లో పాల్గొనే విషయంలో ముందుకు రావాలని, అంతా కలిసి ప్రజలకు సహాయ పడదామన్నారు. అంతే తప్ప పని చేసే వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా




బాధితులకు తగిన విధంగా సహాయం అందిస్తుందని, సాంకేతికతను వినియోగించుకుని బాధితులకు సహాయపడడంతో పాటు మంత్రులంతా క్షేత్ర స్థాయిలో తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ నాయకులు కూడా దానిలో పాలు పంచుకోవాలన్నారు.

**నేను పర్యటిస్తే ఎలా ఉంటుందో గత ప్రభుత్వ నాయకులు వస్తే చూపిస్తా..**

నేను కనిపించడం లేదంటూ, వరదల వేళ విజయవాడ రాలేదంటూ విమర్శలు చేస్తున్న గత ప్రభుత్వ నాయకులు ఒకటి గుర్తు పెట్టుకోవాలన్నారు. విపత్తు వేళ నేను క్షేత్ర స్థాయికి వెళ్తే నా చుట్టూ జనం గుమిగూడి సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. పోలీసులు, ఇతర అధికారుల పని తీరుకు విఘాతం కలుగుతుందని, ఈ కారణం చేతనే అధికారుల సూచన మేరకు క్షేత్ర స్థాయికి రాలేదు తప్పితే మరేమీ కాదన్నారు. ఇంకా నాపై విమర్శలు చేయాలి అనుకునే గత ప్రభుత్వ నాయకులు ఎవరైనా నాతోపాటు పర్యటనకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో స్వయంగా చూపిస్తానన్నారు. వాళ్లు సోషల్ మీడియాలో మాట్లాడడం కాదు, క్షేత్ర స్థాయికి రండన్నారు. వరద బాధితులకు మీవంతు సహాయం చేయండి. అంతేగాని ఆపద వేళ అనవసరపు విమర్శల వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదు. గత ప్రభుత్వ హయాంలో నీటి పారుదల శాఖను పూర్తి గాలికి వదిలేశారు. కనీస నిర్వహణకు కూడా నిధులు ఇవ్వలేదు. గత ప్రభుత్వ హయాంలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడం వెనుక ఇసుక మాఫియాకి సహకరించడమే ప్రధాన కారణమన్నారు. చెయ్యేరు నది మీద అన్నమయ్య డ్యాం కొట్టుపోయేంత వరద వచ్చినా కనీసం గత ప్రభుత్వం స్పందించలేదన్నారు. చుట్టుపక్కల గ్రామాల వారిని అప్రమత్తం చేయలేదు. అన్నమయ్య డ్యాం లష్కర్ రామయ్య వేలాది మందిని అప్రమత్తం చేసి కాపాడారన్నారు. అప్పుడు కూడా గత ప్రభుత్వం స్పందించకపోవడం కచ్చితంగా మానవ తప్పిదమన్నారు. అయితే ప్రస్తుత వరదలు పూర్తిగా ప్రకృతి విపత్తు అని స్పష్టం చేశారు.

# వరద బాధితులకు రూ.120 కోట్ల భారీ విరాళం ప్రకటించిన ఏపీ ఎన్జీవో

ఏపీలో ఇటీవల భారీ వర్షాలు
విజయవాడ ప్రాంతంలో వరద బీభత్సం
లక్షలాది మందిపై వరద ఎఫెక్ట్
ఒక రోజు వేతనాన్ని విరాళం ఇచ్చిన ఏపీ ఉద్యోగులు

**విజయవాడ, సెప్టెంబర్ 4 (వార్తా ప్రభ)** ఏపీ ఉద్యోగులు వరద బాధితుల సహాయార్థం భారీ విరాళం ప్రకటించారు. తమ ఒకరోజు వేతనాన్ని వారు విరాళంగా ఇచ్చారు. ఏపీ ఎన్జీవో జేఏసీ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.120 కోట్ల విరాళం అందించింది. ఈ మేరకు ఏపీ ఎన్జీవో నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఏపీ ఎన్జీవో జేఏసీని అభినందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు అన్ని రంగాల వరకు ముందుకు వస్తున్నారని తెలిపారు. వరద బాధితులకు ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటామని స్పష్టం చేశారు.

# గండ్లను త్వరితగతిన పూడ్చండి -మంత్రి నారా లోకేష్

సీఎం ఆదేశాలతో బీడీసీ కి పడిన గండ్లు పరిశీలించిన మంత్రి లోకేష్
ప్రస్తుత పరిస్థితిని లోకేష్ కి వివరించిన ఇరిగేషన్ మంత్రి రామానాయుడు
మంత్రి లోకేష్ తో కలిసి బీడీసీ కి పడిన గండ్లు పరిశీలించిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్




**జి.కొండూరు: సెప్టెంబర్ 4 (వార్తా ప్రభ)** వరద తీవ్రత దృష్ట్యా ఖర్చు కు వెనకాడకుండా పోలవరం రైట్ మెయిన్ కెనాల్ కి పడిన గండ్లు ను త్వరితగతిన పూడ్చాలని ఏపీ మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ అన్నారు.ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ లతో కలిసి బుడమేరు డైవర్షన్ ఛానల్ కు పడిన గండ్లు ను,బుడమేరు రెగ్యులేటర్ గేట్లు బుధవారం పరిశీలిం చారు.పోలవరం కుడి ప్రధాన కాలువ కు పడిన గండ్లను పూడ్చేందుకు తీసుకోవా ల్సిన చర్యలపై మంత్రి నారా లోకేష్ అధికారులతోచర్చించారు.ఎప్పటికప్పుడు తాజా పరిస్థితిని వివరించాలని ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.అటువంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా భవిష్యత్ కార్యచరణ కోసం చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుడమేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో విజయవాడలోని పలు ప్రాంతాలు నీట మునిగాయనీ,రైట్ కెనాల్ కు గండ్లు పడటం వల్ల కాలువ కింద వందల ఎకరాలలో పంట దెబ్బతిందని మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, లోకేష్ కి వివరించారు. వరద తీవ్రత తగ్గిన వెంటనే ఇక్కడ గండ్లను పూడ్చే పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు.అంతకు ముందు మంత్రి లోకేష్ ఇబ్రహీంపట్నంలో వరద ముంపు ప్రాంతాలను సందర్శించారు.గత రాత్రి కొండపల్లి శాంతినగర్ వద్ద ఎర్ర చెరువు కట్ట తెగడంతో ముందుగా ఎర్రకట్ట చెరువును పరిశీలించిన ఆయన బుడమేరు రెగ్యులేటర్ గేట్లు,లోతట్టు ప్రాంతంలో ఉన్న గ్రామాలను సందర్శించారు.మంత్రి లోకేష్ వెంట మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో పాటు,ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ పిల్లలందరినీ సొంత బిడ్డలుగా చూసుకోవాలి -డిఆర్వో తిప్పే నాయక్



**కాకినాడ సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలందరినీ తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని , విధులు మొక్కుబడిగా కాకుండా మనస్ఫూర్తిగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.తిప్పే నాయక్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని గౌతమి సమావేశ మందిరంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించవలసిన సేవలు అన్నిటికీ అందించేందుకు సిద్ధంగా ఉందని , ఉద్యోగులు మనస్ఫూర్తిగా పనిచేసి వాటిని ప్రజలకు అందే విధంగా చేయాలని ఆయన సూచించారు.ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరూ మనస్ఫూర్తిగా పనిచేసినట్లైతే ప్రజలు ఎవరు ఇబ్బంది పడర ని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టరు కే.ప్రవీణ మాట్లాడుతూ 1st సెప్టెంబర్ – 2024 నుండి 30 సెప్టెంబర్ – 2024 నెలను పౌష్టికాహార మాసోత్సవంగా, "ప్రతి ఒక్కరికి పౌష్ఠికాహారం ప్రారంభం నుండే సరైన పోషణ" అనే నినాదంతో పలు కార్యక్రమాలు వివిధ శాఖల సమన్వయంతో గ్రామ గ్రామాన, పట్టణాల్లో, వార్డుల్లో అలాగే ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మాసోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అన్ని సాంఘిక వర్గాల ప్రజలందరికి సరైన పోషణ, జీవిత కాలంలోని మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత (తల్లి గర్భం దాల్చిన మొదటిరోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాలు నిండే వరకు), పోషకాహారం, విద్య ,వృద్ధి పర్యవేక్షణ , పరిపూర్ణ కరమైన ఆహారం,రక్తహీనత నివారణ, విరేచనాల నివారణ, మెరుగైన పాలన కోసం సాంకేతికత,పర్యావరణ రక్షణ పరిశుభ్రత, పారిశుధ్యం పై అవగాహన కల్పించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావాలన్నారు.రాష్ట్ర మంతటా ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 1 వ తేదీన ప్రారంభించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం "ప్రతి ఒక్కరికి పౌష్ఠికాహారం ప్రారంభం నుండే సరైన పోషణ" అనే నినాదంతో ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు పైన తెలిపిన అంశాలపై రోజు వారీగా వివిధ కార్యక్రమాలను జిల్లా, మండల, గ్రామా స్థాయిలలో చేపట్టనున్నారు.ఈ కార్యక్రమాలలో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వరంలో వివిధ శాఖల (వైద్య %–% ఆరోగ్య శాఖ, విద్యా శాఖ మొదలైన ...) సమన్వయంతో జిల్లా స్థాయిలో ప్రోగ్రాం నిర్వహించడమైనది సదురు ప్రోగ్రాంలో పౌష్టికాహారం వంటలు ప్రదర్శన,అంగన్వాడీ పిల్లలిచే పోషణ బిపడాబి అనే అంశంపై పిల్లలచే లైవ్ ప్రోగ్రామ్,అంగన్వాడి పిల్లలుతో వివిధ రకాల పౌష్టికాహారం సంబంధించి పళ్ళు,ఆకుకూరలు మొదలైన ఆకారాలతో ప్రదర్శించారు. హాజరైన గర్భవతులకు 15 మందికి సీమంతలు, ముగ్గురు పిల్లలకి అన్నప్రాసనలు నిర్వహించడమైనది, వంటల ప్రదర్శన చేసినవారికి బహుమతులు అందచేయడం జరిగింది ప్రోగ్రామ్ ను ఉద్దేశించి సదరు కార్యక్రమానానికి హాజరైన అధికారులు అందరుపై అంశాలపై వారి వారి శాఖల ద్వారా అందించే సేవలు యే విధముగా ఉపయోగించుకోవాలి అనే అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరమణి , డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ మల్లికార్జున రావు, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున,డిఐవో శ్రీనివాసు నాయక్ ,ఆర్డబ్ల్యూఎస్ ఎఈ స్వర్ణ లలిత,ఎస్ సి పిసిఆర్ మెంబర్ కుమారి ఆదిలక్ష్మి,విద్యాశాఖ ఏడి శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లాలో గల సి.డి.పి.ఒ లు,సూపర్ వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు,సహాయకులు,ఆశా వర్కర్స్,ఐసిపిఎస్ ,ఒఎస్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు చిన్నారి చిరు సహాయం



**అమలాపురం, సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం శ్రీరామపురంలో నివసిస్తున్న మట్టపర్తి రాము దస్తావేజు లేఖరి ,ఆయన కుమార్తె లక్ష్మీ కార్తీక సౌందర్య (8) కోరిక మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్ధం రూ.20 వేల చెక్కును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి బుధవారం సాయంత్రం అమలాపురం కలెక్టరేట్లో కలెక్టరును కలిసి అందించారు. చిన్న వయస్సులో పెద్ద మనస్సుతో వరద బాధితులకు తన వంతు సహాయం అందించిన లక్ష్మీ కార్తీక సౌందర్యను కలెక్టరు అభినందించారు.

# బాధిత కుటుంబానికి లంక లితీష్ ఆర్థిక చేయూత



**మైలవరం: సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాధిత కుటుంబానికి మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆర్థిక సాయం అందించారు.మైలవరం గ్రామానికి చెందిన బండారు నవీన్(తాపీ మేస్త్రి) బుధవారం గుండెపోటుతో చనిపోయాడు.స్థానికుల ద్వారా నవీన్ చనిపోయాడని తెలిసి లంక లితీష్ బుధవారం నవీన్ మృత దేహాన్ని సందర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సాయంగా తన సొంత నిధులతో రూ.5000 లను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.లితీష్ వెంట పరామర్శించిన వారిలో బాలకృష్ణ, బుడిపూడి వెంకట్రావు,జల్లి కృష్ణ, వేముల అంకరాజు, జాని , కరీం, మాగిశెట్టి రాము,వేముల అంకరాజు, తెలుగు యువత యూత్ పాల్గొన్నారు.



## డ్రైనేజీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**విస్సన్నపేట సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో నరసాపురం గ్రామంలో డ్రైనేజీ పనులను ఎంపీడీవో ఎస్ వెంకటరమణ పరిశీలించారు. మురుగునీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆమె చెప్పారు.

## వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 123/2022 In O.S. No. 70/2020

Between :-
ఉప్పలపు వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు ... డిక్రీ హోల్డర్
మరియు
1. గొడవర్తి రూపవతి
2. కుర్మా పావని
... జడ్జిమెంటు డెటార్స్

ఈ దిగువ షెడ్యూలు దాఖలా J.D.Rs తాలూకు స్థిరాస్థిని పై కోర్టు వారి ఎదుట ది. 23-09-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.ల నుండి వేలం వేయబడును. కావున కావలసిన వారు వచ్చి సదరు వేలం తేదిన ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై సదరు ఆస్థిని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

కృష్ణా జిల్లా పెడన సబ్ రిజిస్ట్రారి వారి యిలాకా పెడన టౌన్, పెడన మున్సిపల్ ఏరియాలో గల హరిజనవాడలో డోర్ నెం. 5-7-5, RS No. 598/1A కు చెందినటువంటి RCC బిల్డింగ్ మరియు 90.5 చ.గ.స స్థలం.

2వ జడ్జిమెంటు డెటార్‌కు హక్కు కలిగి ఉండి, జడ్జిమెంటు డెటార్స్ 1 మరియు 2 యొక్క స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నటువంటి మరియు జడ్జిమెంటు డెటార్స్ 1 మరియు 2 కలిసి ది. 20-4-2016న సదరు ఆస్థిని పై నెంబరు డిక్రీహోల్డర్‌కు తనఖా పెట్టబడినది. సదరు వేలం కావలసిన ఆస్థికు హద్దులు :-
తూర్పు : గొడవర్తి రాజమ్మ గారి స్థలం అ. 21.0 లు
దక్షిణం : ఈద పాండురంగారావు గారి స్థలము అ. 21.9 లు
పడమర : పడమట వెంకటేశ్వరరావు గారి స్థలము అ. 21.9 లు
ఉత్తరం : ఈద పాండురంగారావు గారి స్థలము మరియు నడక దారి అ.37.0 లు
యీ హద్దుల మధ్య 90.5 చ.గ. స్థలం మరియు ఆర్.సి.సి. బిల్డింగ్ ఉంది.
అమీనా కిమత్తు : Rs. 9,00,000/- D.H.R. కిమత్తు : Rs. 6,00,000/-
Total Market Value for House and Site as per Market Certificate Land Cost of Rs. 6,30,000/-, Structure Cost of Rs. 6,72,000/-.
Total Rs. 13,02,000/-.

**వేలం తేది : 23-09-2024**

ఇట్లు
**ఎమ్. సురేష్ బాబు**
డిక్రీహోల్డర్ తరుపున అడ్వకేట్
మచిలీపట్నం.

02-09-2024.

## ప్రకటన

**మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయవాడ వారి కోర్టులో**
I.A. No. 310/2024
In
O.S. No. 93/2023
Between :-
Karira Bharat Kumar
.... Petitioner/Plaintiff
And
Meka Srinivasa Rao
.... Respondent/Defendant
To
Meka Srinivasa Rao,
S/o. Hanumantha Rao,
Address : A-426, Ward No. 55,
A.S. Nagar, Vambay Colony,
Vijayawada,
N.T.R. District-520015.

I.A. No. 310/2024 in O.S. No. 93/2023 లో ప్రతివాది హాజరు నిమిత్తం పై కోర్టు వారు ది. 24-09-2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. కావున పై తెలిపిన ప్రతివాది పైన తెలిపిన కోర్టు వారి ఎదుట ది. 24-09-2024 ఉదయం గం. 10-30 ని.లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని పక్షంలో మీకు పరోక్షముగా కోర్టు వారు తీర్మానించెదరు.

**వాయిదా తేది : 24-09-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
A. Nancharaiah,B.Com., B.L.,
M. Gopinadh, B.A., L.L.B.,
P.R.S. Ramya Sri, B.B.A. L.L.B.,
Advocates
29-9-3(1st Floor),
Govindarajulanaidu St.,
Nakkala Road, Suryaraopet,
Vijayawada.
Cell : 9440518899.
3-9-2024

# కాకాణి నిజాయితీ ప్రజలందరికి తెలుసు!

## విలేకరుల సమావేశంలో పొదలకూరు వైసిపీ నాయకులు.



**పొదలకూరు సెప్టెంబర్ 04 (వార్తాప్రభ)** రాజకీయంగా కానీ వ్యక్తిగతంగా కానీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మచ్చ లేని నాయకుడని పొదలకూరు వైసిపీ నాయకులు అన్నారు.బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.రెండ్రోజుల క్రితం పొదలకూరు మండలం మరుపూరు గ్రామానికి చెందిన వైసిపీ నాయకులు వల్లూరు గోపాల్ రెడ్డి ఫోర్జరీ డాక్యుమెంట్లు కలిగి వున్నాడనే నెపంతో తహశీల్దారు లేని అధికారాన్ని ఉపయోగించి పోలీసుల సాయంతో అతని ఇంటి మీద తనిఖీ చేయించిన విషయమై మంగళవారం నాడు కాకాణి స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద అధికారులపై మీడియా సమక్షంలో హెచ్చరికలు జారీ చేసిన విషయం విధితమే.ఈ నేపథ్యంలో నిన్న సాయంత్రం స్థానిక తెదేపా నాయకులు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతి పరుడని ఆరోపించారు.దీనిని ఖండిస్తూ బుధవారం వైసిపీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి నిప్పు లాంటి మనిషని అవినీతిని సహించడని నాయకులకు కార్యకర్తలకు కష్టమొస్తే తాను ముందుంటారని తెలిపారు.ఇకనైనా కాకాణిపై బురదజల్లడం మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి షేక్ అంజాద్ కోనం బ్రహ్మయ్య తెనాలి నిర్మలమ్మ షేక్ ఖాదర్ మదిరెడ్డి రమణారెడ్డి గంగవరపు వేణుగోపాల్ రెడ్డి బసవనూరు హరి వైసిపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనం తినే ఆహారం తో మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది

## ఎంపీడీవో ఎస్ వెంకటరమణ



**విస్సన్నపేట సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**సూక్ష్మ పోషకాలు విటమిన్లు ఖనిజలవనాలు శరీరానికి అవసరమని మనం తినే ఆహారం తో మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని న్యూట్రిషన్ డే ప్రోగ్రాం లో భాగంగా ఎంపీడీవో ఎస్ వెంకటరమణ తెలియజేశారు. స్థానిక మండలంలోని నరసాపురం ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ స్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలు రకాలైన ఇన్ఫెక్షన్లు రోగాలను తరిమికొట్టేందుకు కార్బోహైడ్రేట్లు ఖనిజాలు ఫైబర్ విటమిన్లు వంటి బలవర్ధక పోషక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అనురాధ ఈసీ దాస్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశు పోషకులకు సాంద్రీకృత దాణా పంపిణి

## 250 మంది పశు పోషకులకు దాణా అందజేసిన వెటర్నరీ అధికారులు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**:మండల పరిధిలోని వరద ముంపు గ్రామాలైన ఈలప్రోలు, గుంటుపల్లి, తుమ్మలపాలెంలో 250 మంది పశుపోషకులకు బుధవారం పశు వైద్య శాఖ అధికారులు సాంద్రీకృత దాణా పంపిణీ చేశారు.పశు వైద్య శాఖ నందిగామ ఇంచార్జ్ డిడి డాక్టర్. కృష్ణమూర్తి మాట్లాడుతూ కృష్ణానది నుంచి,పోలవరం రైట్ కెనాల్ కి పడిన గండ్లు కారణంగా ఈ ప్రాంత పొలాలు వరద ముంపుకు గురయ్యాయనీ,దీంతో పశువులకు మేత లభించక పశుపోషకు లు ఇబ్బందులు పడుతున్నారని అన్నా రు.పశువుల కోసం ప్రభుత్వం సాంద్రీకృత దాణా పంపిణీ చేస్తుందన్నారు.ఈ అవకాశాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కృష్ణమూర్తి కోరారు.ఈ కార్యక్రమంలో గుంటుపల్లి గ్రామ సర్పంచ్ భూక్యా కవిత, తుమ్మలపాలెం టీడీపీ నాయకుడు బొమ్ము రాము, కొండపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ స్వాతి, గుంటుపల్లి ఎల్ఎస్ఏ పూర్ణిమ, ఈలప్రోలు ఏహెచ్ఏ, ఆర్ఎస్ కె బి.తిరుపతమ్మ, గుంటుపల్లి సీఆర్పీ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు చర్యలు చేపట్టండి

## -అధికారులకు ఆదేశాలిచ్చిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ సెప్టెంబర్ 4 (వార్త ప్రభ)**:-వాతావరణ శాఖ కీలక ప్రకటన మేరకు రానున్న రెండు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కోరారు. ముఖ్యంగా వృద్ధులు,గర్భిణీలు, బాలింతలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి ముందస్తు చర్యలను తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే సౌమ్య ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వరద బాధిత ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసిందని ఈ సందర్భంగా సౌమ్య తెలిపారు. తుఫాను ప్రభావం నుండి కోలుకునే వరకు ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు సౌమ్య సూచించారు.

# వ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమం



**పొదలకూరు సెప్టెంబర్ 04 (వార్తాప్రభ)** పట్టణంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో బుధవారం సబ్ డివిజన్ స్థాయిలోని పొదలకూరు చేజర్ల కలువాయి రాపూరు మనుబోలు మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులకు గ్రామ ఉద్యానవన సహాయకులకు ఎంపిఈలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ప్రకృతి వ్యవసాయం నవధాన్యాల సాగు వాటి వలన ప్రయోజనాలు బిందుసేద్యం స్ప్రింకర్లు రిజిస్ట్రేషన్ ఎన్ఆర్ఈజిఎస్ ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు అందుబాటులో వున్న పథకాలు ఈ-పంట ఈకేవైసి ఉద్యానవన శాఖ అందిస్తున్న పథకాలు అపరాలలో తెగుళ్లు పురుగు దశ కీటకాలు సోకడం వాటి నివారణ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంట సంరక్షణ లాంటి అంశాల మీద శిక్షణ ఇచ్చారు.అనంతరం సబ్ డివిజన్ పరిధిలోని పురుగు మందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు.రాబోయే సీజన్ లో పురుగు మందులు, ఎరువుల కొరత లేకుండా ముందుగానే స్టాక్ అందుబాటులో వుంచుకో వాలన్నారు.అలాగే రిజిస్టర్ లను బిల్ బుక్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ డి మాలకొండయ్య జిల్లా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ మునిరత్నం ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి జిల్లా ఉద్యానశాఖ అధికారి సుబ్బారెడ్డి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ప్రసన్న రాజేష్ సురేఖ హసీనా ఏ నర్సోజీరావు కె శివనాయక్ ఏ వాసు శశిధర్ ప్రతాప్ సోమ సుందరం జహీద్ శ్రీదేవి శేషగిరి వ్యవసాయ శాఖ అధికారులు ఉద్యానవన శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరబిందో ఫార్మా ఫౌండేషన్ వితరణతో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం


**చేజర్ల సెప్టెంబర్ 04 (వార్తాప్రభ)** మండలానికి చెందిన రెడ్డివారి కండ్రిక




గ్రామంలో బుధవారం ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో దాదాపు 5 లక్షల రూపాయల విలువైన రెండు వేల లీటర్ల త్రాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వింజమూరు ప్రాంతానికి చెందిన కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ పారిశ్రామిక అనుమతులు కమిటీ సభ్యులు ప్రొఫెసర్ యల్లాల వెంకట రామిరెడ్డి మరియు ధరణి సేవా సమితి మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి యల్లాల మంజుల వారి చొరవతో రెడ్డివారి కండ్రికలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారి వితరణ తో స్థానిక ప్రజల దాహార్తిని తీర్చే దానికి ఈ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ధరణి సేవా సమితి తరపున బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు నెల్లూరు జిల్లాలో బుక్కాపురం కాటేపల్లి శంఖవరం వింజమూరు లోని నడుమూరు కొత్తూరు నెల్లూరులోని జివిఆర్ఆర్ కాలేజ్ మాముదూరు మహిమలూరు కంభంపాడు డీసీ పల్లి చేజర్ల లోని ఉలవపల్లి బుచ్చిరెడ్డిపాలెం నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం మొదలైన 14 ప్రాంతాలలో ఇప్పటివరకు దాదాపు 70 లక్షల రూపాయలు విలువైన 2000 లీటర్ల త్రాగునీటి ఆర్వో ప్లాంట్లను ధరణి సేవా సమితి సౌజన్యంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వేదాంత ఆయిల్ కంపెనీ రిలయన్స్ కోరమాండల్ నయారా స్పీక్ జేసెన్స్ మొదలైన పరిశ్రమల యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా అనేక వేల మంది ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు తెలియజేశారు. అదేవిధంగా ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో మాముదూరు గ్రామంలో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు జూట్ బ్యాగులు మరియు ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని ఈ సందర్భంగా ధరణి సేవాసమితి ప్రతినిధులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెంబర్ శ్రీ గంగవరం కృష్ణారెడ్డి పలసాని సురేష్ లెక్కల రామిరెడ్డి మరియు ఇతర గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మండలంలో 4000 హెక్టార్లు ముంపునకు గురైనట్లు అంచనా

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన కెవికె గరికపాడు శాస్త్రవేత్తలు



**నందిగామ సెప్టెంబర్ 4 (వార్త ప్రభ)** వరద ముంపునకు 4000 హెక్టార్ల పంట పొలాలు గురి అయినట్లు అంచనాలు వేయటం జరిగింది అని వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ ఐకే శ్రీనివాన్ తెలిపారు.బుధవారం మండల పరిధిలోని కొండూరు, దాములూరు,సోమవారం, రుద్రావరం మరియు గొల్లముడి గ్రామాలలో వరదకు ముంపునకు గురైన పొలాలను కెవికె గరికపాడు శాస్త్రవేత్తల బృందంతో కలిసి శ్రీనివాస్ పరిశీలించారు. పిలకలు కట్టే దశలో ఉన్న వరి మరియు పత్తి,మొక్కజొన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం తీసుకోవలసిన చర్యలను, రసాయనాలను రైతులకు వివరించారు. ఈ పర్యటనలో కెవికె గరికపాడు శాస్త్రవేత్తలు డాక్టర్ కృష్ణంరాజు,డా: వెంకటేశ్వర్లు, డా: శివప్రసాద్ డా: రాజశేఖర్ మరియు నందిగామ మండల వ్యవసాయ శాఖ అధికారి ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బాటిళ్లు పంపిణీ చేసిన మాతా సుబ్బారావు



**పెడన సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**వరద తాకిడికి అతలాకుతలమైన విజయవాడ నగరంలో బాధితులను ఆదుకునేందుకు ఉక్కొక్కరు ముందుకు వస్తున్నారు. కృష్ణాజిల్లా పెడన మండలం పెనుమల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మాతా సుబ్బారావు మంచినీళ్ల బాటిళు పంపిణీ చేసి వితరణ చూపారు. దాదాపు 200 కేసులు మంచినీటి బాటిల్స్ బాధితులకు అందజేసినట్లుగా అయన చెప్పారు. సింగ్ నగర్ వాంబే కాలనీ కండ్రిక ప్రాంతాల్లో మంచినీరు అందక అల్లాడిపోతున్న ప్రజలకు వీటిని అందించారు. ఇక్కడ పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఆయన ఆవేదన చెందారు. సుబ్బారావు ఆదర్శంగా తీసుకుని బాధితులను ఆదుకునేందుకు మరింత మంది ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పర్యావరణాన్ని కాపాడాలి- ఎం.పి.

## ఆర్.కే.వై. ఫౌండేషన్ ద్వారా బిజెపి నేత రవికుమార్ ఆధ్వర్యంలో మట్టి గణనాధుల పంపిణీ



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 4 (వార్తాప్రభ):**పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో ఆనవాయితీగా ప్రతి సంవత్సరం మట్టి గణపతులను తయారు చేయించి నియోజకవర్గంలో ఉన్న గేటెడ్ కమ్యూనిటీస్, అపార్ట్మెంట్స్,మరియు కాలనీలలో ఆర్ కే వై ఫౌండేషన్ ద్వారా గణపతుల పంపిణీ కార్యక్రమము బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.కార్యక్రమంలో భాగంగా బుధవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా మట్టి గణేశుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభింపజేశారు.ఈ సందర్భంగా కొండ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పర్యావరణాన్ని కాపాడుతూ చక్కని వాతావరణం లో గణేష్ చవితి పండగను జరుపుకోవడం మంచి సాంప్రదాయమని తెలుపుతూ ఈ కార్యక్రమం చేపడుతున్న రవి కుమార్ యాదవ్ ని అభినందిస్తూ చేవెళ్ల పార్లమెంటు ప్రజానీకానికి గణేష్ చవితి శుభాకాంక్షలు తెలిపారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆ గణపతిని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రవికుమార్ యాదవ్ కోరారు

# అన్ని దానాల కన్నా నేత్ర దానం గొప్పది

## "వాసన్ ఐ కేర్" ఆస్పత్రిలో నిర్వహించిన జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 4 (వార్తాప్రభ):**ప్రపంచ కంటి దినోత్సవం సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పిఎన్ఆర్ ఎంపైర్ బిల్డింగ్ లో గల వాసన్ ఐ కేర్ హాస్పిటల్ లో నిర్వహించిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఆగస్ట్ 25 నుండి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా జరిగిన నేత్రదానం అవగహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అన్ని దానంలో కన్నా నేత్రదానం గొప్పది అని,మన శరీరంలో అన్ని అవయవములకన్నా కన్ను ప్రధానావయవము.ప్రకృతిలో ఏది ఆస్వాదించాలన్నా( చూడాలన్న) కంటి చూపు ముఖ్యం అని,అలాంటి కండ్లను మరణానంతరం దానం చేయడం వలన మరో ఇద్దరికి కంటి చూపు ఇచ్చే గొప్ప అవకాశం ఉందని,ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపినవారం అవుతాము అని,ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన సదస్సు ను నిర్వహించడం గొప్ప విషయం అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు.వాసవి ఐ కేర్ హాస్పిటల్ వారిని ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.నేత్రదానం ఎవరైనా చేయవచ్చు అని ,నేత్రదానం వలన ముఖంలో (కళ్ళకు) ఎటువంటి మార్పు ఉండదు. కేవలం కంటి గుడ్డు పై గల పల్చటి పొర (కార్నియా) ను మాత్రమే స్వీకరించబడును అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసి పది మందికి వెలుగులు నింపినవారం అవుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రిక్ శ్రీనివాస్,రమేష్ పటేల్ మరియు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ కావ్య రెడ్డి,డాక్టర్ మయూరి బత్తుల,వాసన్ ఐ కేర్ హాస్పిటల్ రీజినల్ మేనేజర్ పి.ప్రసాద్,జి.ఎం నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి!!

## తక్షణమే 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలి

## కే.విశ్వనాథ్, ఐ.ఎఫ్.టి.యు. జాతీయ సహాయ కార్యదర్శి



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఆర్థికంగా నష్టపోయిన వరద బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు ఐ.ఎఫ్.టి.యు. జాతీయ సహాయ కార్యదర్శి కే.విశ్వనాథ్. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటనలో పలు డిమాండ్లను తెలియజేశారు నాయకులు విశ్వనాథ్. వరద బీభత్సం వలన మరణించిన వారికి 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. వరద ప్రవాహంలో చిక్కుకున్నటువంటి ప్రజలను ఎన్.డీ ఆర్.ఎఫ్. బృందాలచే తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించాలని ప్రకటించారు.

# వలిగొండ నూతన ఎస్సైగా వి యుగేందర్ గౌడ్

**వలిగొండ: సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**వలిగొండ నూతన ఎస్సైగా వి యుగేందర్ గౌడ్ బదిలీలో భాగంగా పోచారం ఐటి కార్డార్ నుండి బదిలీపై బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఎస్ఐ వలిగొండ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న డి మహేందర్ లాల్ ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.నూతన ఎస్సై యుగేందర్ మాట్లాడుతూ మండల మరియు పట్టణ ప్రజలు విజ్ఞప్తి శాంతి భద్రతల పరిరక్షణ కు సహకరించాలని.గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకొని పోలీసులకు సహకరించాలని కోరారు.



# ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ సన్మాన సభను విజయవంతం చేయండి.

## -మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సురేందర్ కర్నే.



**జవహార్ నగర్, సెప్టెంబర్,04:(వార్తా ప్రభ)**టీచర్ దేశానికి దిక్సూచి, సమాజం నిర్మాణానికి పునాది రాయి లాంటివారని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సురేందర్ కర్నే అన్నారు. తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో సెప్టెంబర్ 6న నిర్వహించే సన్మాన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి ని సన్మాన సభకు అతిథిగా హాజరుకావాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారిని కలిసి ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వ టీచర్ సేవ ఎంతో ప్రైవేట్ టీచర్ సేవ కూడా అంతే ఉంటుందని అని గుర్తు చేశారు. ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని స్కూల్స్, జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ ఇతర అన్నీ కాలేజీలు కలుపుకొని చూస్తే దాదాపు 8 లక్షల మంది ఉంటారని, ప్రైవేట్ విద్యాసంస్థలలో పని చేస్తున్న టీచర్స్ లెక్చరర్స్ సేవలను గుర్తుగా, వారి ఎక్స్పీరియన్స్ ను ప్రాతిపదికగా తీసుకుని గౌరవించుకుందామని, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే గౌరవ సన్మాన సభలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎడ్యుకేషన్ ఈజ్ ఆల్ వేస్ గ్రేట్!!

■ చదువుకు వయసుకు ఎలాంటి సంబంధం లేదు ■ దూరవిద్య ద్వారా డిగ్రీ పట్టా పొంది ఉద్యోగ అవకాశాలు సాధించండి ■ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం శాసనసభ్యులు



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎడ్యుకేషన్ ఈజ్ ఆల్ వేస్ గ్రేట్ అని అన్నారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య డిగ్రీ, పీజీ కోర్సులకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... చదువుకు వయసుకు ఎలాంటి సంబంధం లేదు అని అన్నారు. దూరవిద్య ద్వారా డిగ్రీ పట్టా పొంది ఉద్యోగ అవకాశాలు సాధించండి అని నియోజకవర్గ యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరుపతి నాయక్, జెట్టి రాము, సాగర్, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల జీవనశైలి ఆదర్శనీయంగా ఉండాలి

■ తాడిబొయిన రామస్వామి యాదవ్ ■ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుక



**శేరిలింగంవల్లి,సెప్టెంబర్ 4 (వార్తాప్రభ):**మధ్యాహ్నము జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,శేరిలింగంపల్లి నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మరియు సరస్వతీమాత చిత్రపటాలకు జ్యోతి ప్రదీపనము చేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య వై. రెడ్డి శ్యామలగారు,పీఠాధిపతి, భాషాభివృద్ధి పీఠము,తెలుగు విశ్వవిద్యాలయం విచ్చేసి శేరిలింగంపల్లి మండల పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,జవహర్ నవోదయ,గురుకుల బాలుర మరియు బాలికల కళాశాలలు,రాయదుర్గ్, కొత్తగూడ,శేరిలింగంపల్లి, మియాపూర్ జిల్లా పరిషత్తు హైస్కూల్స్ కాంప్లెక్స్ లహో పరిధిలో గల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులలో 35 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను సాంప్రదాయ పద్ధతిలో (సన్నాయి మేళాల నడుమ వేద పండితుల ఆశీర్వచనము,శాలువా, జ్ఞాపిక,పగడి,పుష్పగుచ్ఛము మరియు తాంబూలంతో) ఘనంగా సత్కరించటం జరిగింది.ఈ కార్యక్రమం తూనిక రాఘవేంద్రరావు (సామాజికవేత్త మరియు బిల్డర్) సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్యామల మాట్లాడుతూ ఈ సమాజంలో కుల మత ప్రాంతాలకు అతీతంగా గౌరవింపబడే వృత్తి అధ్యాపక వృత్తి"అని అన్నారు."వేద కాలం నుండి మాతా పితరుల తరువాత గురువుకు పెద్ద పీఠం వేసింది ఈ సమాజం.విద్యార్థులను అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు నడిపించే వాడే గురువు. గురువు తను ఆర్జించిన విజ్ఞానాన్ని అంతా కూడా శిష్యులకు ధారపోసి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే వాడు గురువు.సృష్టి, స్థితి, లయల నిర్దేశకుడే గురువు. అందుకనే గురు పూజా మహోత్సవము జరుపుకుంటున్నాము. మనదేశంలో సెప్టెంబర్ 5వ తేదీన ఈ గురుపూజా మహోత్సవాన్ని జరుపుకుంటున్నాము.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అసాధారణ ప్రజ్ఞాశాలి, రాజనీతి కోవిదుడు, విద్యావేత్త,ప్రజాస్వామ్య విలువలను నెలకొల్పడంలోనూ,విద్యకు సమున్నత స్థానాన్ని కల్పించడంలో ఆయన చూపిన చొరవ అయనను చరిత్రలో నిలిచిపోయేలా చేసింది.ఆయన విశ్వవిఖ్యాత తాత్వికవేత్త.ఆయన అధ్యాపకుడిగా, ఆచార్యుడిగా,ఉప కులపతిగా,యునెస్కో అధ్యక్షుడిగా,విదేశీ రాయబారిగా,స్వతంత్ర భారత ఉప రాష్ట్రపతిగా,రాష్ట్రపతిగా సమాజానికి, దేశానికి విశేషమైన సేవలు అందించారు.ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో పాఠాలను బోధించారు.ఆయనను కేంబ్రిడ్జ్,ఆక్స్ ఫర్డ్ లాంటి అనేక విదేశీ విద్యాలయాలు డాక్టరేట్లతోటి సత్కరించడం జరిగింది.ఆయన భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశపెట్టారు. భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని అందుకున్నారు.ఆయన తరగతి గదులలో దేశ భవిష్యత్తు ఉంటుందని చాటి చెప్పారు.జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని సెలవిచ్చారు. ఉపాధ్యాయులే భవిష్యత్ సమాజ నిర్దేశకులు అని పేర్కొన్నారు.ఆయన ఉపాధ్యాయ వృత్తికి గుర్తింపు మరియు గౌరవాన్నిహొ కలిగించారు.ఆయన గొప్ప తాత్విక రచయిత. తత్వశాస్త్రంపై అనేక రచనలు చేశారు.ఆయన మన అందరికి ఆదర్శప్రాయుడు. ఆయన గౌరవార్థం ఆయన పుట్టినరోజైన సెప్టెంబర్ 5వ తారీఖును ఉపాధ్యాయ దినోత్సవంగా 1962 నుండి నిర్వహించుకుంటున్నామని తెలిపారు.నేటి యువ ఉపాధ్యాయులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని క్షేత్ర స్థాయిలో వస్తున్న పరిణామాలను నిశితంగా గమనిస్తూ నూతన విద్యా విధానంలో వస్తున్న మార్పులను ఆకళింప చేసుకొని భావి భారత పౌరులైన విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందించి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయవలసిన సామాజిక బాధ్యత అధ్యాపకులదే అని అన్నారు. అధ్యాపక వృత్తికి ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని అధ్యాపకుల జీవనశైలి మిగతా వారికి ఆదర్శప్రాయంగా ఉండే విధంగా నడుచుకోవాలి" అని కోరారు." విద్యార్థులు గురువులు చెప్పిన విధంగా నడుచుకొని,ఎల్లవేళలా గురువులను గౌరవించాలి. వారి తల్లిదండ్రులు కూడా గురువులను గౌరవిస్తూ సహకరించాలి" అని కోరారు.ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్న ప్రభ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో టీ.రాఘవేంద్రరావువివిధ పాఠశాలల,కళాశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వి.ఫణికుమార్, అమ్మయ్య చౌదరి,వాణి సాంబశివరావు,జనార్ధన్, పాలం శ్రీను,నేమానివిశ్వశాంతి, జీ.వెంకటధర్మసాగర్ , విజయలక్ష్మి,త్రివేణి, మమతా,సత్యవాణి,వరలక్ష్మి, జీ.వి.రావు,బాలన్న, ఎం.ఎస్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## -మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,



**జవహార్ నగర్, సెప్టెంబర్,04:(వార్తా ప్రభ)**ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, అన్నారు.జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి చెన్నపురం చెరువు అలుగును సందర్శించి నీటిని అంచనావేసి లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతానికి తీసుకు వెళ్లడానికి చర్యలు చేపట్టామని అన్నారు. ముంపు ప్రాంతాలను సందర్శించి వర్షపు నీరు నిలువ లేకుండా దిగువనకు వెళ్లే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ రెడ్డి, కార్పొరేటర్ పల్లపు రవి,పోలీస్ సిబ్బంది, సిఐ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, నాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# 57 క్వింటాళ్ల పిడిఎస్ రైస్

## పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం టూటౌన్ పోలీసులు మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కొత్తగూడెం టూటౌన్ పి.ఎస్. పరిధిలోని రామవరం నెహ్రూ బస్తీ లో పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు నెహ్రూ బస్తీ కి చెందిన ఎస్. కె.యాకూబ్ పాషా ఇంటి వద్ద ఏన్కూర్ మండలం, కేసుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు పగడాల నరేష్,సిద్దల కాంతారావు,జెర్రిపోతుల హరీష్,మందనపు ఆదర్శ్, కేలోతు సక్రియ రామవరంకు చెందిన ఎస్కే యాకూబ్ పాషాలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఒక అశోక్ లేలాండ్ వెహికల్ ట్రాలీ బొలెరో వ్యాన్ కారుని అదుపులోకి తీసుకొని.57 క్వింటాళ్ల బరువు గల 114 పిడిఎస్ రైస్ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. విలువ సుమారుగా 1,48,200/-రూపాయలు విలువగల .పీడియస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ వివరాలను వెల్లడించారు.

# నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,



**జవహార్ నగర్, సెప్టెంబర్, 04:(వార్తా ప్రభ)**జవహార్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన సురేష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జవహార్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఈ సందర్భంగా వారికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,కో- ఆప్షన్ సభ్యురాలు శోభ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోడీ నేతృత్వంలో అభివృద్ధి పథంలో భారతదేశం-కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

## బిజెపి నాయకులు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో

## బిజెపి సభ్యత్వం కార్యక్రమం ప్రారంభం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 4 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం లో గల అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సభ్యత్వ నమోదు చేయించాలని కార్యకర్తలకు సూచించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో,వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం అన్ని రంగాల్లో సమూల మార్పులతో ప్రగతిపథంలో ముందుకు సాగుతోంది.దేశ అభివృద్ధికి మీ వంతు కృషిని అందించేందుకు,బిజెపిలో సభ్యత్వం పొందండి,దేశ ప్రగతిలో భాగస్వామ్యం అవ్వండి అన్ని అన్నారు. సభ్యత్వ నమోదుకు తక్కువ రోజులు ఉన్నందున వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా,డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు,స్థానిక నేతలు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుంది.-బండి రమేష్



**కూకట్ వల్లి, సెప్టెంబర్4(వార్తాప్రభ)**వరద ముంపు బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నగరంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్ ప్రాంతం నీటిమంపునకు గురైంది. అప్పటినుండి పరిసర కాలనీలన్నీ నీటిలోనే ఉన్నాయి. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో బుధవారం బ్లిస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బాధితులకు పలు పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఈ శిబిరంలో వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వరద బాధితులకు పార్టీ తరఫున ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు కొనసాగుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగిరెడ్డి,విట్టల్ రెడ్డి, నరసింహ, మస్తాన్ రెడ్డి, నయుముద్దీన్, మొయిజుద్దీన్, శివ చౌదరి, బచ్చుమల్లి, సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## విలక్షణ దార్శనిక నాయకుడు



నారావారిపల్లె నుంచి వచ్చిన దివ్య తెలుగుతేజం నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రి అయి నేడు 30వ ఏటలో అడుగు పెడుతున్నారు! ఆర్థికశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ చేయడం చంద్రబాబు ప్లస్ పాయింట్! 28 ఏళ్లకే ఎమ్మెల్యే అయి కుర్రాడిగా అసెంబ్లీలో అడుగు పెట్టి, కాంగ్రెస్ పార్టీలో మంత్రి అయిన చంద్రబాబు భవిష్యత్ ముఖ్యమంత్రి అని అప్పట్లో ఎవ్వరూ ఊహించి ఉ ండరు ఒక్క వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మినహా! కాంగ్రెస్ పార్టీ వదిలి తెలుగుదేశం పార్టీలో చేరినప్పుడు, ఎన్టీఆర్ కు అల్లుడు అయినప్పుడు కూడా ఎవ్వరూ పెద్దగా గుర్తించలేదు ఒక్క దగ్గుబాటి వెంకటేశ్వరరావు మినహా! లక్ష్మీపార్వతి పెత్తనం ఎక్కువైనప్పుడు అప్పటి అత్యంత ముఖ్యమైన నాయకులను ఒక్క తాటిపైకి తీసుకు రావడంలో, ఎన్టీఆర్ ను ముఖ్యమంత్రి పీఠం నుంచి దించడంలో, పార్టీ పగ్గాలు చేతబట్టి తన 45వ ఏట ముఖ్యమంత్రి అయిపోవడం వెనుక చంద్రబాబు చాణక్య ఆలోచనలు ఒక్కసారిగా జనానికి తెలిసి వచ్చాయి! అప్పటికే ఆర్థిక రెవెన్యూ శాఖల మంత్రిగా ఆయన చేపట్టిన సంస్కరణలు, నాయకత్వ లక్షణాలు, కొందరిని పక్కన పెట్టడాలు, కొందరిని కలుపుకుపోవడాలు వెరసి ఒక గొప్ప నాయకుడిగా ఆయన్ని తెలుగుదేశం నాయకులే తీర్చిదిద్దారు! ప్రతి నాయకుడిలో ఒక మంచి లక్షణం ఉ ంటుంది! రెండో కోణమూ ఉంటుంది! వాటన్నిటిని చూస్తూ తనకు తాను మలుచుకుంటూ ఎదిగిన తీరు నిజంగా ఆశ్చర్యమే! స్ఫూర్తిదాయకమే! ఎన్నో ఆటు పోట్లు! ఎన్నో ఎదురు దెబ్బలు! మరెన్నో నిద్ర లేని సంఘర్షణలు! పార్టీ వెనకడుగు, ప్రభుత్వం పై మరకలు వాటిని తుడిచే ప్రయత్నంలో వెన్నుపోటు అనే అతి పెద్ద ముద్ర ప్రతిపక్షం నుంచి, గిట్టని వారి నుంచి శాశ్వతంగా వేయించుకున్నారు! కాంగ్రెస్ పార్టీ అభిమానులు ముఖ్యంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వీరాభిమానులు బలంగా నమ్మారు! నిజానికి ఆ తరువాత వచ్చిన ఎన్నికల్లో జనం హారతి పట్టారు! అయినా అవకాశంగా మలుచుకుని అప్పటి ప్రతిపక్షం వెన్నుపోటు అనే ముద్ర బలంగా వేసింది! ఇప్పటికీ అదే ముద్ర వెంటాడుతూనే వుంది అరిగిపోయిన రికార్డులా! అయినా పంటి బిగువన భరించడం చంద్రబాబుకే సాధ్యం! నిజానికి చంద్రబాబు భయస్తుడు! కానీ, సంకల్ప బలం ఎక్కువ కాబట్టి నిలదొక్కుకోగలిగాడు! పోరాట పటిమ ఆయన్ని మడమ తిప్పనివ్వదు! ప్రతిపక్షంలో వున్నప్పుడు అందరిని కలుపుకుపోతుంటారు! కార్యకర్తలతో కలసిపోతుంటారు! అధికారంలోకి వస్తే మాత్రం అప్పటి వరకు కష్టపడిన నమ్ముకున్న వాళ్ళను నిర్దాక్షిణ్యంగా దూరం పెట్టేస్తారు! వేరే కోటరీ వచ్చేస్తుంది! అధికారం పోగానే ఆ కోటరీ మాయమైపోతుంది! మళ్ళీ పార్టీ కోసం కష్టపడే వాళ్ళను చేరదీసి ప్రోత్సహించి అధికారంలోకి రావడానికి సుగమం చేసుకుంటారు! ఇది ఇప్పటి నుంచే కాదు! గత మూడు పర్యాయాలు అదే జరిగింది! ఇప్పుడూ అదే జరుగుతోంది! దీనికి ఒకే ఒక్క కారణం ప్రభుత్వంలో అధికారంలో వున్నప్పుడు తప్పు జరగకూడదని నిరంతరం ఆయన భయపడుతూ ఉ ంటారు! అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు విజన్! అప్పట్లో 2020, ఇప్పుడూ 2047 వికసిత్ ఆంధ్రప్రదేశ్! చంద్రబాబు తన ఆలోచనలతో శంఖుస్థాపనలు చేసి అనుకున్నది పూర్తి చేస్తాడు! కానీ, అది ప్రారంభించే సమయానికి ఆయన పదవిలో ఉండరు! మొత్తానికి ఇటు ప్రస్తుత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో చంద్రబాబు అభివృద్ధి చేసినవి ఎన్నో ఎన్నెన్నో ఉ న్నాయి! మహానేతలు రాష్ట్రానికి ముఖ్యమంత్రులు అయి ఉండొచ్చు కానీ, చంద్రబాబులా ముందుచూపు దార్శనికత మరొకరిలో చూడలేం! అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మరో నాయకుడిని మనం చెప్పుకోలేం! ఎందుకంటే, చంద్రబాబులా నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రి అయ్యే అదృష్టం ఇంకెవ్వరికి మన తెలుగు రాష్ట్రాల్లో రాలేదు! చంద్రబాబు రికార్డు భవిష్యత్ లో కూడా చెదరకపోవచ్చు! చంద్రబాబులో దూకుడు కనిపించదు! స్థితప్రజ్ఞత కనిపిస్తుంది! అచి తూచి నిర్ణయాలు తీసుకోవడమే అతని బలం! అదే అతని బలహీనత! అక్రమాలు, అవినీతి లేని నాయకులు ఈ కాలంలో ఒక్కరిని కూడా చూడలేం! ఎందుకంటే, పార్టీలు నిలబడాలన్నా, రాజకీయ రంగంలో కొనసాగాలన్నా అంతా డబ్బుతో ముడి పడిన వ్యవహారమే! సొంత డబ్బులు ఎవ్వరూ ఖర్చు పెట్టరు! పెట్టినా ఆతరువాత అంతకంతకు తీసుకోక తప్పదు! ఇందులో చంద్రబాబు మినహాయింపు కాదు! తన కోసం చేయకపోయినా పార్టీ బలోపేతం కోసం చేయకతప్పదు! నాలుగు దశాబ్దాల అనుభవంలో ఆయన మీడియా ముందు ఏడ్చింది ఒకే ఒక్కసారి! అదీ అసెంబ్లీలో ఎదుర్కొన్న అవమాన భారం! అలాగే ఎన్నో కేసులు చుట్టు ముట్టినప్పటికి అన్నింట్లో స్టే తెచ్చుకుంటూ నెట్టుకు రాగలిగారు! కానీ, స్కిల్ నైపుణ్యం కేసులో ఆధారాలు లేకున్నా జైలు జీవితం గడపకా తప్పలేదు! ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో దారుణాలు చవి చూశారు! అయినా తొణకని అసాధారణ రాజకీయవేత్త చంద్రబాబు! నిజానికి ఆయన్ని ఒక దీర్ఘ మొండి వ్యాధి చుట్టు ముట్టి రోజూ ఇబ్బంది పెడుతూనే ఉంటుంది ఎన్నో ఏళ్ళుగా! కానీ, ఆయన ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటారో ఏమో గానీ, 50 డిగ్రీల ఎండలో చెమటలు కారుతున్నా చలించక మొండిగా ప్రచారం చేసి ముఖ్యమంత్రి అయి సాధించారు 74వ ఏట!రాజకీయ రంగంలో రాణించడం అంత సులభం కాదు! సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం అందరికి అసాధ్యం! కానీ, చంద్రబాబు నాయుడు అవకాశం వచ్చిన ప్రతిసారి తన విలక్షణత చాటుకుంటూనే వచ్చారు! అవకాశం వచ్చినప్పుడు చక్రం తిప్పే అపర చాణుక్యుడుగా పేరు గడించారు! ఆయనకు ఎంత మంది వీరాభిమానులు వున్నారో అంతకంతకు ద్వేషించే వాళ్ళు ఉన్నారు! ఆయన వర్గానికి అంట కాగుతారనే కక్ష కావచ్చు, అసలు ఆ వర్గం పొడ గిట్టని వాళ్ళు ఆయన్ని దారుణంగా ద్వేషిస్తూ ఉంటారు! కానీ, చంద్రబాబు అవేవి పట్టించుకోరు! నెగటివిటీ దరి చేరనివ్వరు! పాజిటివ్ దృక్పథంతో ముందుకు పోతూనే ఉ ంటారు! అసూయ ద్వేషాలు ఆయనలో కనిపించవు! ఆయన్ని తిట్టినవారిని సైతం మళ్ళీ మళ్ళీ ఆయనే కలుపుకుపోతుంటారు! అలాంటి వాళ్లతో సర్దుకు పోతుంటారు! అదే చాణక్య రాజకీయం! అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు సార్లు, విభజిత ఆంధ్రప్రదేశ్ లో రెండవసారి ముఖ్యమంత్రి అయిన తొలి తెలుగు తేజం నారా చంద్రబాబు నాయడే! రాజకీయ రంగంలో ఎక్కువ కాలం ఉ ండాలంటే ఆరోగ్యం ముఖ్యం! క్రమశిక్షణ ఆరోగ్యం సరైన ఫిట్ నెస్ తో యువతకు స్ఫూర్తినిచ్చిన నేత చంద్రబాబు! చంద్రబాబుకు ముందు అనంతరం ఎంతో మంది మేధస్సుగల నేతలు వచ్చినా ఆరోగ్యం కాపాడుకోలేక ఎందరో వెళ్లిపోయారు! ఈ వయసులోనూ రోజుకు 18 గంటలు శ్రమిస్తూ ఎందరినో తీర్చిదిద్దుతూ ముందుకు దూసుకెళుతున్న మహా శ్రామిక నేత చంద్రబాబు! ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఆయనొక ఘన చరిత్ర! తెలుగు రాజకీయ రంగంలో చంద్రబాబు పేరు అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది! మార్మోగుతూనే ఉంటుంది!

## వరద బాధితుల సహాయార్థం రూ.5లక్షల చెక్కు అందజేసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్



**కాకినాడ, సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)** వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపు మేరకు కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షులు నన్న రామకృష్ణ, సెక్రటరీ మొగలి నాని, కాకినాడ ఏరియా అధ్యక్షులు మేదరపాటి బాబిలు రూ.5లక్షల చెక్కను అదేవిధంగా పట్టాభి ఓవర్సీస్ సంస్థ వారి తరపున ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీవీ విఎస్కే గోవిందరాజు ఒక లక్ష రూపాయల చెక్కును, ఏపీఎస్డబ్ల్యూసీ సామర్లకోట ఇన్వెస్టర్ గోడౌన్ల తరపున బి. శ్రీనివాసరావు ఒక లక్ష రూపాయలు,బాలాజీ ట్రాన్స్పోర్ట్ ప్రొప్రైటర్ వల్లా బాబ్జి పదివేల రూపాయల చెక్కులను సివిల్ సప్లై కార్పొరేషన్ డి ఎంతో కలిసి కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలికి అందజేశారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు దాతృత్వంతో దాతలు ముందుకు రావడం అభినందనీయమని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## కవులూరు లో ట్యాంకర్లతో మంచినీరు సరఫరా





**జి.కొండూరు: సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని కవులూరు గ్రామంలో ప్రజల దహార్తి ని తీర్చడం కోసం ఆ గ్రామ పంచాయితీ ఆధ్వర్యం లో ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా కు శ్రీకారం చుట్టారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామానికి సరఫరా చేసే కృష్ణాజలాల పైపులైన్లు పూర్తిగా ధ్వసం అయ్యాయి.దీంతో గ్రామంలో మంచినీటి ఎద్దడితో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు.వారం పదిరోజుల వరకు మంచినీరు రావని గ్రామ పంచాయితీ అధికారులు టాం టాం వేయించారు.మంచి నీరు లేక ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రజలకు గ్రామ పంచాయి తీ నిధులతో గ్రామ సర్పంచ్ కొండా మరియమ్మ ఆధ్వర్యంలో,గ్రామ కార్యదర్శి ఐ.రామచంద్రరావు పర్యవేక్షణలో బుధవారం నుంచి ట్యాంకర్లు ద్వారా గ్రామస్తులకు మంచినీరు సరఫరా చేస్తున్నారు. విటిపిఎస్ వద్ద ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి మొత్తం 6ట్యాంకర్లతో గ్రామంలో ని అన్ని ఏరియాల ప్రజలకు మంచినీరు సరఫరా చేస్తున్నట్లు కార్యదర్శి రామచం ద్రరావు వెల్లడించారు.మూడు రోజుల నుంచి మంచినీరు సరఫరా లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వరద ముంపుకు గురైన గ్రామాలను సందర్శించిన ఎం.పి. బాలశౌరి



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 4: (వార్తాప్రభ)**గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం లోని పలు గ్రామాలలో జనసేన నాయకులు, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మంగళవారం సాయంత్రం పర్యటించారు.కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించిన ఏం పి బాలశౌరి



ఓగిరాల , దంట గుంట తదితర గ్రామాల్లో ప్రజా సమస్యలు విని అక్కడికక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. అలాగే ఆయన స్వంతంగా ట్రాక్టర్ నడిపి పుట్టగుంట ప్రాంతంలో బుడమేరు ముంపును పరిశీలించారు. రామన్నగూడెం లో పై నుండి వచ్చే వాగు పూడిక తీఇస్తానని హామీ ఇచ్చారు. రామన్నగూడెం కు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఎం పి వెంట జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు , మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు , వీర మహిళలు సింగవరపు సూర్యావతి ,కూటమి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, రామన్నగూడెం సర్పంచ్ రెడ్డి వీరాంజనేయులు , అన్నే చైతన్య , చలసాని శ్రీనివాసరావు, రెడ్డి వాసు, కార్యకర్తలు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

## మంత్రి పార్థసారథి స్ఫూర్తితో...... వరద బాధితులకు వేల మందికి ఆహారం, వాటర్ బాటిల్స్, అరటి పండ్లు పంపిణీ






**నూజివీడు: సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**: రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి పిలుపుతో రోటరీ క్లబ్ ఆఫ్ నూజివీడు మ్యాంగో టౌన్ ద్వారా 3000 మందికి వెజ్ బిర్యానీ, వాటర్ బాటిల్స్ విజయవాడ వరద బాధితులకు పంపిణీ నిమిత్తం అందించడం జరిగింది.నూజివీడు మండలం, సుంకొల్లు గ్రామం నుండి 2 వేల వాటర్ బాటిల్స్ 1000 అరటిపండ్లును సుంకొల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు ఆరేపల్లి రాంబాబు, ఆరేపల్లి రవి, లోకేష్ , ఆరేపల్లి రాంబాబు , జగన్,పల్లెపాముల రంగారావు, పెండెం విజయ్ కుమార్, శ్రీకాంత్,మరియు ఆరేపల్లి పౌండషన్ ఆధ్వర్యంలో సుంకొల్లు గ్రామం నుండి విజయవాడ నగరంలో వరద బాధితులకు పంపిణీ నిమిత్తం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా పాల్గొన్నారు.అదేవిధంగా చాట్రాయి మండలం, చనుబండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నక్కా రాము 2 వేల వాటర్ బాటిల్స్ ను బాధితులకు పంపిణీ చేసేందుకు విజయవాడకు వాహనంలో పంపించారు.నూజివీడు పట్టణానికి చెందిన కాంట్రాక్టర్లు పి, శ్రీకాంత్. పి, చిన్నారి. వై, బాబి. వై, చిన్ని. ఎమ్, రమేష్ తదితరులు విజయవాడ వరద బాధితులకు 2 వేల మందికి వెజ్ బిర్యానీ ప్యాకెట్లు, వెయ్యి మందికి బిస్కెట్ ప్యాకెట్లు వరద బాధితులకు పంపిణీ నిమిత్తం అందించడం జరిగింది.ఆపద సమయంలో తోటివారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, ప్రజలు, నాయకులు వచ్చి వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్చందంగా ముందుకు రావాలని మంత్రి పార్థసారథి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భోజనం, వాటర్ బాటిల్స్, ఆహార పదార్థాలు అందించిన ప్రతి ఒక్కరిని మంత్రి సారథి అభినందించడం జరిగింది.

## మంత్రి సారథి ని అడిగిన వెంటనే కుర్చీలు అందజేసిన మంత్రి



**నూజివీడు సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**: రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గత వారం పర్యటన భాగంగా నూజివీడు పట్టణంలో పర్యటించగా కోనేరు పేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది ఆశా వర్కర్లు ఏ ఎన్,ఎమ్,లు ,కలిసి మంత్రి కి మా సెంటర్ కు వచ్చే పేసేంట్లకు,సిబ్బందికి తగినన్ని కుర్చీలు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని మా సెంటర్ కు కొన్ని కుర్చీలు అందజేయవలసినదిగా మంత్రి కోరగా వెంటనే తన వ్యక్తిగత సిబ్బందిని కుర్చీలు ఏర్పాటు చేయమని మంత్రి ఆదేశించారు. వారం వ్యవధిలోనే హెల్త్ సెంటర్ కు కుర్చీలు మంత్రి అందజేశారు. బుధవారం ఉదయం మంత్రి క్యాంప్ ఆఫీసుకునకు హెల్త్ సెంటర్ సిబ్బందిని పిలిపించి 50 కుర్చీలను కార్యాలయ సిబ్బంది అందజేశారు. తన సొంత డబ్బుతో 50 కుర్చీలు అడిగిన వెంటనే అందజేసిన మంత్రి పార్థసారథి కి కోనేరు పేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేసారు.



## తపసిపూడిలో పోషకాహారమాసోత్సవం

**మచిలీపట్నం సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోషకాహారం విలువల గురించి ప్రతి తల్లి తెలుసుకోవలసిన అవసరం ఉందని సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) సిడిపిఓ గ్లోరీ అన్నారు. ఈనెల ఒకటో తేదీ నుంచి జరుగుతున్న పోషకాహార మాసోత్సవంలో భాగంగా బుధవారం నాడు బందరు మండలం తపసిపూడి అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతినెల 5వ తేదీలోపు పిల్లల బరువులను నిర్ధారించాలని ఆమె సూచించారు. వయసుకు తగ్గ ఎత్తు ఎత్తుకు తగ్గ బరువు ఉండేవిధంగా తప్పనిసరిగా చూసుకోవాలన్నారు. అలాగే పిల్లల పోషణ స్థాయిని కూడా ప్రతినెల క్రమం తప్పకుండా తెలుసుకోవాల్సిన అవసరం తల్లులపై ఉందన్నారు. ఇంకా పలు విషయాలపై ఆమె అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్ర మస్తాన్ బాబు సూపర్వైజర్ లక్ష్మి పంచాయతీ కార్యదర్శి అనిల్ ఉపాధ్యాయులు రమేష్ బాబు బాలస్వామి తపసిపూడి మంగినపూడి గోపువానిపాలెం మరిదిబ్బ అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఐదవ రోజుకు చేరిన లితీష్ సహాయ చర్యలు



**మైలవరం :సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలో కొనసాగుతున్న వరద సహాయ చర్యలు బుధవారం 5వ రోజుకు చేరుకున్నాయి.బుధవారం తెల్లవారుజామున ఒంటి గంట నుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి దేవుని చెరువు,తారకరామా నగర్ లో వరద నీరు చేరుకోవడంతో నగర్ వాసుల విజ్ఞప్తి మేరకు లితీష్ బుధవారం ఉదయం సహాయ చర్యలు చేపట్టారు.జెసిబి లతో వరద నీటిలో కొట్టుకొచ్చిన చెత్తను,మట్టిని తొలగించి వర్షపు నీటిని బయటకు పంపించే ఏర్పాటు చేశారు.ఈ సహాయ చర్యల్లో దూరు బాలకృష్ణ ,బుడిపూడి వెంకట్రావు,వేముల అంకరాజు, వడ్డెర సంఘం ప్రెసిడెంట్ గుంజి మహేశ్వర రావు,వేముల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టండి-ఎమ్మెల్యే



**మైలవరం: సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల కురిసిన భారీ వర్షాల వర్షాల వల్ల దెబ్బతిన్న చెరువులకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని స్థానిక శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ కోరారు.బుధవారం ఆయన మాట్లాడుతూ మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాలకు చెందిన ఎన్డీఏ నేతలు, రైతులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలన్నారు.ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారితో మాట్లాడినట్లు వెల్లడించారు.చెరువులకు పడిన గండ్లు తాత్కాలికంగా పూడ్చకపోతే మళ్ళీ పొలాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందన్నారు.ఇసుక బస్తాలు, గ్రావెల్ ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తక్షణమే గండ్లు పూడ్చాలని నాయకుల కు, అధికారులకు,రైతులకు సూచించా రు.జలవనరుల శాఖా మంత్రి ముఖ్య మంత్రి గారితో మాట్లాడి తక్షణమే కావాల్సిన నిధులు కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని వసంత కృష్ణప్రసాద్ తెలియయజేశారు.

## మళ్లీ ఉధృతమైన ఏనుగు గడ్డ వాగు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):**- మండల పరిధిలోని చిలుకూరు వద్ద ఏనుగు గడ్డ వాగు మరోసారి ఉధృతంగా ప్రవహిస్తోంది.తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా లో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మున్నేరు, కట్టలేదు ఉ ధృతంగా ప్రవహిస్తున్నాయి.వీటి ప్రభావంతో ఏనుగు గడ్డ వాగు ఉగ్రరూపంతో ఉరకులు వేస్తోంది.చిలుకూరు వద్ద వాగు పొంగి రహదారిపై ఉధృతంగా ప్రవహిస్తోంది.ప్రజలు, వాహనచోదకులు ప్రమాదకరంగా వాగు దాటుతున్నారు.అధికారులు స్పందించి ప్రజలు వాగు దాటకుండా కటడి చేయాల్సిన అవసరం ఉంది.





ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం చెర్వుమాధవరం గ్రామంలో వరద ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్న భూక్యా లాలు, భూక్యా జవహర్ లాల్, బాణావతు సోని, భూక్యా చెందు, బాదావతు సత్యమ్మ గృహాలు **- వార్తా ప్రభ-ప్రతినిధి జి.కొండూరు**

# ప్రతి ఒక్కరికి ఆహారం చేరేలా చర్యలు



## ప్రభుత్వం వరద బాధితులకు అండగా నిలుస్తుంది - మంత్రి పార్థసారథి



**పెనమలూరు, సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర గృహనిర్మాణం ,సమాచార పౌర సంభందాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి కృష్ణా జిల్లా, పెనుములూరు నియోజకవర్గం లోని శ్రీనగర్,పులిపాక లోని వరద ప్రభావిత ప్రాంతాలలో బుధవారం ఉదయం పెనుములూరు శాసన సభ్యుడు బోడే ప్రసాద్ తో కలసి పర్యటించారు. భాదితులకు అందుతున్న సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆహారం,మంచి నీరు,మందులు ప్రభుత్వం అందిస్తోందని, భాదితులకు ప్రభుత్వం ఆండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

## పులిహొర డబ్బాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ

**శ్రీనివాస ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత,ఇంజనీర్ మేడా శ్రీనివాసరావు**



**విస్సన్నపేట సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**బుడమేరు వరద బాధితులకు ముస్తాబాద్, సింగ్ నగర్ ఏరియాలలో పులిహొర డబ్బాలు మినరల్ వాటర్ బాటిల్స్ ను మూడవ రోజు కూడా అందజేస్తున్నట్లు శ్రీనివాస ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత ఇంజనీర్ మేడా శ్రీనివాసరావు మీడియా సమావేశం తెలిపారు. బుడమేరు వరదను ముందస్తుగా అంచనా వేసి ఉంటే భారీ నష్టం జరిగేది కాదని వాలంటరీ వ్యవస్థ ఇప్పుడు కూడా ఉన్నట్లయితే ప్రతి ఒక్కరికి ఆహారం పాలు నీళ్లు తదితర సదుపాయాలు అపార్ట్మెంట్లలో ఉన్న వారికి సైతం బురద పాలు కాకుండా అందేవని చాలామంది ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మూడు రోజులుగా పులిహొర డబ్బాలు వాటర్ ప్యాకెట్లు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ అండ్ కన్స్ట్రక్షన్ సిబ్బంది మరియు ఏరువ చంద్రమౌళీశ్వర రెడ్డి కట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రావు యూత్ వితరణ



**విస్సన్నపేట సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలో బాబు జగజ్జీవన్ రావు యూత్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కె లక్ష్మీ కళ్యాణి చేతుల మీదుగా ఆహార బాక్సులను వరద బాధితులకు అందించేందుకు యూత్ సభ్యులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్ మాట్లాడుతూ సహకారం అందించిన వారు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( డాబా శీను) , జిల్లా నాయకులు ఆకుల రాధాకృష్ణ, ఎం ప్రభాకర్ ,పి రాంబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాదెళ్ల నాగమణి, మండల పట్టణ టిడిపి పట్టణ అధ్యక్షులు మర్రిబోయిన వెంకటేశ్వరరావు (చిన్నోడు) ,టిడిపి మహిళ అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి, సుధాకర్, తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, ఆసుపత్రి డైరెక్టర్ మురుగుల ప్రసాద్, స్టాలిన్ డి నారాయణ, ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అడుగులో అడుగు వేద్దాం సంఘటితంగా ఆదుకుందాం

**విస్సన్నపేట చాంబర్ ఆఫ్ కామర్స్**



**విసన్నపేట సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**తుఫాను వరద బాధితులకు మన చేతనైన చేయూతనిద్దామని సమిష్టిగా ముందుకు వెళదామని బాధితులను ఆదుకుందాం అని బాలాజీ సైకిల్ స్టోర్స్ అధినేత కుక్కడపు శ్రీరాంబాబు మీడియా సమావేశంలో తెలిపారు. వస్త్రాలు బియ్యం కూరగాయలు మనకు అందుబాటులో ఉన్న వస్తువు ఏదైనా వరద బాధితులకు అందిద్దామని ఆయన చెప్పారు.మరిన్ని వివరాలకు తనను కాని కుక్కడపు ప్రసాదరావు ,కుక్కడపు వెంకటరత్నం హనుమాన్ లడ్డు లను సంప్రదించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఆహార పంపిణీ ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎమ్మెల్యే గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**వరద ప్రభావిత ప్రాంతాల భాదితులు ప్రతి ఒక్కరికీ ఆహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు .వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం విస్తృతంగా సహాయక చర్యలను చేపడుతోంది. ఆహారం మంచినీరు బాధితులకు అందజేసేందుకు అదనపు సిబ్బందిని కేటాయిస్తూ వాహనాల ద్వారా సరఫరా చేస్తోంది. వరద బాధితులకు ఆహరం, నీరు అందించేందుకు దాతలు స్వచ్ఛంగా ముందుకు వస్తున్నారు. దాతలు తీసుకొచ్చిన ఆహారాన్ని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో రిజిస్ట్రేషన్ చేసుకొని, ఎక్కడ అవసరం ఉందో ఆయా ప్రాంతాలకు వాహనాల్లో తరలిస్తున్నారు. బుధవారం మంత్రులు కొల్లు రవీంద్ర , పొంగూరు నారాయణ, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లతో కలసి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దగ్గరుండి ఆహారం పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గత నాలుగు రోజులు గా లక్షలాది మంది వరద బాధితులకు ఆహారాన్ని పంపిణీ చేశామన్నారు. అనుకోని విపత్తు వచ్చినప్పుడు సహాయం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపైన ఉంటుందని అన్నారు. వరద లో చిక్కుకున్న చివరి వ్యక్తి వరకు ఆహారాన్ని అందించే బాధ్యత తమ ప్రభుత్వానిదే అన్నారు.



దాతలు , ధార్మిక సంస్థలు కూడా పెద్ద ఎత్తున ముందుకు ఆహారాన్ని పంపిస్తున్నారన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . అధికారులు , ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే ఇవన్నీ సక్రమంగా సాగుతున్నాయని చెప్పారు . రాజకీయ విమర్శలకు ఇది సరైన సమయం కాదన్న యార్లగడ్డ వీలైతే ప్రజలకు సహాయపడాలని, సహాయం చేసే వాళ్ళ పై నిందలు వేయకూడదని హితవు పలికారు.

## వరద బాధితులకు సాయి తాజ్ ఉద్దీన్ బాబా వితరణ



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 4(వార్తాప్రభ)**ప్రకృతి వైపరీత్యాలతో అల్లాడుతున్న కృష్ణాజిల్లా మరియు ఎన్టీఆర్ జిల్లాల్లోని ప్రజలకు నేను ఉన్నాను... అంటూ హనుమాన్ జంక్షన్ బాపులపాడు గ్రామంలోని సాయి తాజ్ ఉద్దీన్ బాబా చారిటబుల్ ట్రస్ట్ తన వంతు సహాయాన్ని అందిస్తుంది. బుడమేరు వరద ప్రవాహానికి ఇల్లు మునిగిపోయిన బాధితులకు బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేటలోని 200 మందికి భోజనం అందజేశారు. విజయవాడలోని భవానిపురం, సింగ్ నగర్, ప్రాంతాల్లో నాలుగువేల మంచినీళ్ల బాటిల్స్, 1500 మందికి భోజన సదుపాయము మరియు బిస్కెట్ ప్యాకెట్స్ , పాల ప్యాకెట్లు,అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎండి అక్బర్ షరీఫ్ సూఫీ రహీం, ఇబ్రహీం, శ్రీకాంత్, వాసు, ఖాన్, జిన్న, తదితరులు పాల్గొన్నారు రేపు కూడా సింగ్ నగర్ ,భవానిపురం ప్రాంతాలలో సహాయం చేస్తానని ట్రస్ట్ చైర్మన్ అక్బర్ షరీఫ్ సూఫీ తెలిపారు.



## వరద బాధితులకు బాసటగా సాయి కల్యాణి




**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 04 (వార్తాప్రభ)**ఎడతెరపి లేకుండా మూడు నాలుగు రోజులపాటు కురిసిన వర్షం విజయవాడ నగరంతో పాటుగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో వలు ప్రాంతాలు ముంచెత్తింది. అదేసమయంలో ఎగువన కురిసిన భారీవర్షాలతో ఒకవైపు కృష్ణమ్మ, మరోవైపు బుడమేరు ఉగ్రరూపం దాల్చడంతో విజయవాడతో పాటుగా గన్నవరం నియోజకవర్గంలో వలుప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. లక్షలాది మంది వరద నీటిలో రోజుల తరబడి చిక్కుకొని తినడానికి తిండిలేక, తాగడానికి నీరు లేక అల్లాడుతున్నారు. ఈనేపధ్యంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి ఆధ్వర్యంలో బాపులపాడు మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బుధవారం రోజున వరద బాధితులకు మధ్యాహ్నం ,సాయంత్రం కలిపి 600 ఆహార పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా సాయి కల్యాణి మాట్లాడుతూ, స్వయంగా సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో పగలురాత్రి తేడా లేకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల సహకారంతో బాధితులందరికీ ఆహారాన్ని, సహాయ సహకారాలు అందిస్తున్నారని సాయి కల్యాణి తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో రోజుకి కొన్ని లక్షల ఆహార పొట్లాలను వరద బాధితులకు అందిస్తూ అదుకుంటున్నారని ఆమె కొనియాడారు. గత జగన్ రెడ్డి హయాంలో గండ్లు పూడికతీత తీయకపోవడం వలనే నేడు వరద నీరు ఇళ్లలోకి, పొలాల్లోకి చేరాయని, ఇది కప్పిపుచ్చుకునేందుకు బాధితులకు అండగా నిలుస్తున్న సీఎం చంద్రబాబుపై, అమరావతిపై విషప్రచారానికి జగన్ రెడ్డి తెరలేపారని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. గత నాలుగు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూనందు వలన స్వయంగా సహాయ కార్యక్రమాలలో పాల్గొనలేకపోయానని సాయి కల్యాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం గ్రామ టీడీపీ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ రెడ్డి వీరాంజనేయులు, యూనిట్ ఇంఛార్జి చలసాని శ్రీనివాసరావు, కృష్ణా జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గండేపూడి నితీష్, తెలుగు యువత నాయకులు అన్నే చైతన్య, దశరథ ప్రసాద్ ఫెర్టిలైజర్స్ గ్రూపు సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తోటల్లో నీటి నిల్వలలను తొలగించాలి

**నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ బొర్రా కనకమహాలక్ష్మి...**

**ఏలూరు/నూజివీడు, సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**.. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలతో మామిడితోటల్లో



బాగా నీరునిల్వ ఉండే అవకాశం ఉందనీ, రైతులంతా దానిని తొలగించే ఏర్పాట్లు చేసుకోవాలని డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం అనుబంధం గా ఉన్న నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ బొర్ర కనకమహాలక్ష్మి కోరారు. బుధవారం జిల్లా ఉద్యానశాఖ అధికారి రామ్మోహన్ తో కలిసి నూజివీడు మండలం మీర్జాపురంలో మిర్చిపంటను పరిశీలించారు. రాష్ట్రంలో మామిడి ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా, ఉభయ గోదావరి, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అధిక విస్తీర్ణంలో సాగవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల అధిక వర్షాలు పెద్దఎత్తున కురిసినందున మామిడితోటల్లో కొమ్మలు విరగటం, ఇంకొన్ని చోట్ల చెట్లు ఒరగటం వంటివి జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్లో మామిడితోటల్లో వీలైనంత త్వరగా అధికంగా ఉన్న నీటిని పంపించే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కొత్తగా నాటిన మొక్కలకు, 2-3 అడుగుల ఎత్తు ఉండే కర్రలను ఊతం ఇవ్వాలని పేర్కొన్నారు. ఒరిగిన లేదా పడిపోయిన చిన్న చెట్లను లేపి మట్టిని ఎగదోయాలన్నారు. విరిగిన కొమ్మలను కత్తిరించి పైభాగాన బోర్డో పేస్ట్ లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను పూతగా పూయాలని సూచించారు. మొక్క చుట్టూ డబుల్‌రింగ్ పద్ధతి ద్వారా పాదులను ఏర్పాటుచేయటం వలన నీరు మొదల్లో నిల్వవుండా నివారించొచ్చునని వివరించారు. చెట్ల మధ్య దున్ని తేమ ఆవిరి అయ్యేలా చూడాలని కోరారు. యూరియా 500 గ్రా, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 500 గ్రాములు, పశువుల ఎరువు 25 కిలోలు చొప్పున ఒక్కో చెట్టుకి వేసుకోవాలన్నారు. చెట్లు త్వరగా కోలుకోవడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, బరాక్స్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కార్బండిజమ్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడం ద్వారా పక్షి కన్ను తెగులును నివారించొచ్చునని వివరించారు. ఆకులను కత్తిరించే ముక్కు పురుగు ఆకుచుట్టు పురుగునివారణకు పురుగు ఆశించిన ఆకులను పోగుచేసి తగులబెట్టాలన్నారు. క్లోరిపైరిఫాస్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆకు తొలుచు పురుగు నివారణకు ఆశించిన ఆకులను కత్తిరించి కాల్చివేసి క్వినాల్‌ఫాస్ ఒక ఇసి క్యూ2 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆకులపైన బబ్బులు, ఆకు జల్లెట్ గూరు పురుగు నివారణకు పురుగు కట్టిన గూళ్లను తొలగించాలి. తద్వారా క్వినాల్‌ఫాస్ 2.మి.లీ. లేదా క్లోరో పైరిపాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. వర్షాలు తగ్గాక వేడివాతావరణం లో రసం పీల్చే పురుగులు వచ్చినట్లయితే ఇమిడా క్లోప్రిడ్ 0.3 ఏం.ఎల్. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.

## కటకం శెట్టి బాబి ఆధ్వర్యంలో బాధితులకు బియ్యం పంపిణీ



**కాకినాడ సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ వరద బాధితులకు సహాయార్థం భవానిపురం నందు తెదేపా కాకినాడ రూరల్ కో -కో-ఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ (బాబీ) ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న పర్యవేక్షణలో డివిజన్లు నందు సుమారు 1500 మందికి బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు చిన్న సుబయ్య, కాకినాడ జిల్లా కార్యదర్శి కౌజు నెహ్రూ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లాబత్తుల అప్పారావు,కరప మండల మాజీ ఎంపీపీ గుళ్ళిపల్లి శ్రీనివాసరావు రూరల్ మండలం మాజీ జెడ్పీటీసీ కాకరాపల్లి సత్యవతి చలపతిరావు,లోవరాజు మాజీ జిల్లా మహిళా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఏటుకూరి నాగమణి,జిల్లా మహిళా కార్యదర్శి కంచుమర్తి లావణ్య జనసేన వీరమహిళ మమ్మిడి పుష్పలత ,కరప మండల రైతు విభాగం మార్కండేయులు గైగోలుపాడు తెలుగుదేశం నాయకులు పాలిక నాగరాజు, వాసంశెట్టి మురళీకృష్ణ,మందరపు చిట్టిబాబు,యూత్ ప్రెసిడెంట్ కృష్ణకాంత్, కాకినాడ రూరల్ తెలుగుదేశం యువనాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు భోజనాలు అందించిన తెలుగు యువత



**వీరులపాడు,సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)** వీరులపాడు మండలం నుంచి వరద బాధితులకు సహాయార్థం భోజనాలు అల్లూరు తెలుగు యువత అల్లూరు గ్రామం లో వరద బాధితులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో టిడిపి, జనసేన సహాయ సహకారార్థాలతో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వరద బాధితులను ఆదుకోవాలని అందరూ కి నిర్వహకులు పిలుపునిచ్చారు.



## పనిచేయని బోరుకు పంచాయతీ సిబ్బంది మరమత్తు

**వీరులపాడు,: సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**జయంతి గ్రామంలో ఎన్నో రోజులుగా పనిచేయని బోర్ ను ఈరోజు పంచాయతీ శాఖ సిబ్బంది వచ్చి మరమ్మత్తులు చేయటం జరుగుతుంది. అక్కడ ప్రజలు నీళ్ల లేక చాలా ఇబ్బందిగా పడుతున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



వీరులపాడు మండలం,కూడలి బ్రిడ్జి వద్ద ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని చూస్తూ వీరులపాడు పోలీసు వారు ప్రహర క, రాకపోకలను నిలిపివేసిన చిత్రం-**వార్తా ప్రభ వీరుల పాడు.**

## బంటుమిల్లి రోడ్, వ్యాపారస్తుల ఆధ్వర్యంలో శ్రీ గణపతి ఉత్సవాల పందిరి రాట ప్రతిష్ఠ..



**గుడివాడ : సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల పందిరి రాట ప్రతిష్ట కార్యక్రమాన్ని బుధవారం ఉదయం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ జవ్వాజి గంగరాజు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడివాడ పట్టణంలో యక్కలి మణిదీప్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారిగా వ్యాపారస్తులు కలిసికట్టుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని జవ్వాజి గంగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య ప్రముఖులు జిల్లా రఘు, జగత్, కురాళ్ళ శ్యాంసుందర్, కారేపల్లి పవన్ కుమార్, ముప్పిడి నాగరాజు, మద్దాలి వెంకటరమణ, పాల్వాది శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధనియాల పేట ముంపు ప్రాంత ప్రజలు

పునరావాస కేంద్రాలకు తరలిరావాలి..

-విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధికార ప్రతినిధి మజ్జాడ నాగరాజు..



**గుడివాడ : సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత నాలుగు రోజులుగా వర్షాలు పడుతున్న కారణంగా స్థానిక 30 వ వార్డు -ధనియాల పేటలో వరద ప్రభావిత ప్రాంతంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు వార్డు అధ్యక్షులు మజ్జాడ నాగరాజు విస్తృత పర్యటన చేసి ప్రజలకు భరోసా కల్పించారు. ముఖ్యంగా ఎవరు కూడా ఇబ్బంది పడవద్దని వెనిగండ్ల రాము గారు పునరావాస కేంద్రాన్ని పాత మున్సిపల్ ఆఫీస్ దగ్గర కైకాల సత్యనారాయణ కళామందిరం వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు కూడా ధనియాల పేట లో ముంపు ఉన్న ప్రాంత ప్రజలు తరలి రావాలని నాగరాజు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజిక సాధికారత కమిటీ సభ్యులు కోడూరు ప్రభు, తాడేపల్లి శ్రీనివాసరావు, కొన్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొనడం జరిగినది.

## ముంపుకు గురైన ప్రాంతాల్లో ఎమ్మెల్యే "ఉగ్ర" ఆధ్వర్యంలో పారిశుద్ధ్య, శానిటేషన్ పనులు

**కనిగిరి సెప్టెంబర్ 4 వార్తా ప్రభ ప్రతినిధి**



విజయవాడ భారీ వరదలకు నగరం మురికితో నిండిపోయిన నేపథ్యంలో విజయవాడలోని 41వ డివిజన్ ఇంచార్జ్ బాధ్యతలు తీసుకున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం కార్పొరేషన్ సిబ్బందితో శానిటేషన్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వరద ఉధృతి తగ్గిన ప్రతి వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టి మురికిని బయటకు పంపించే కార్యక్రమం జరుగుతుంది అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. పారిశుద్ధ్య కార్యక్రమాన్ని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యక్షంగా పరిశీలిస్తూ వీధులలో రోడ్లపై పేరుకుపోయిన బురద, మురుగును తొలగించే విధంగా పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు.





వాంబే కాలని , వార్డ్ 61 లో సహాయ శిబిరాలకు స్వయంగా బాధితులను చేరవేస్తూ మంచి నీటి పంపిణీ చేస్తున్న రెవిన్యూ, విపత్తుల నిర్వహణ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా **వార్తా ప్రభ, విజయవాడ**




ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలోని హెచ్. ముత్యాలంపాడు వద్ద బుడమేరు వాగులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద కు పూర్తిగా ధ్వంసమైన వంతె, చప్ట **- వార్త ప్రభ-ప్రతినిధి,జి.కొండూరు**

## ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు.. గుడివాడ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు..





**గుడివాడ సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి):** బుధవారం తుఫాను ప్రభావంతో ఇందిరానగర్ న్యూ కాలనీ వాసులను పునరావస కేంద్రం అయినటువంటి ఇందిరానగర్ స్కూల్లో ప్రజలకు గుడివాడ జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ వెజ్ బిర్యానీ ప్యాకెట్లు, పులిహోర, వాటర్ ప్యాకెట్ లు, బిస్కెట్ లు ఇచ్చినారు. అలాగే చెంచు పేట లో మునిగిన ఇళ్ల వద్దకు వెళ్లి బిర్యానీ, మంచి నీళ్లు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు వేమూరి త్రినాథ్, సాయన రాజేష్, చింతా రామకృష్ణ, సీతారాం, నాగూర్, వెంకటేష్, సుంకర వెంకట్, అంజి, భాను, వినోద్, సాయి కృష్ణ, నవీన్, పవన్ వీర మహిళలు గేదెల కళ్యాణి, పడాల సౌమ్య, నల్లి భవాని తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ రూరల్ మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో..**

రామన్నపూడి పిఏసిఎస్ పరిధిలో గల ఆయుకట్ట ముంపుకు గురైన తట్టివర్రు -రామన్నపూడి సరిహద్దులో గల ముంపుకు గురైన పొలాలను పరిశీలించి రైతులను అడిగి వివరాలు తెలుసుకోవడం.. వెంటనే వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులు ముంపు నివారణ చర్యలు వేగవంతం చేయవలసిందిగా గుడివాడ రూరల్ మండలం జనసేన పార్టీ తరఫున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంటూరి గజేంద్ర, ఉపాధ్యక్షులు బట్టు రవికిరణ్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

**మాజీ సర్పంచ్ వేణు ఆధ్వర్యంలో కర్రకట్ట గట్టు ఏర్పాటు..**

కుదరవల్లి బుడమేరు కర్రకట్ట మీద వరద ఉధృతి పెరిగి కర్రకట్ట పొర్లె పరిస్థితి ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగ కుండా ఎమ్మెల్యే రాము ఆదేశాల మేరకు కుదరవల్లి టీడీపీ పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మసిముక్కు వేణు ఆధ్వర్యంలో వరద ముంపు ఊరి మీదకి రాకుండా కర్రకట్ట గట్టు.. బలహీనంగా ఉన్న చోట గ్రామము లోని టీడీపీ కార్యకర్తలతో కలసి గట్టు కట్టలతో కట్టారు.

**గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్ ఆధ్వర్యంలో.. :**

గుడివాడ -రైల్వే స్టేషన్ రోడ్ లో గత వారం రోజులుగా వర్షాలు కారణంగా రోడ్లమీద అన్న యాచకులు పేదవారు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో బుధవారం ఆకలితో అన్నార్థులకు ఆకునూరి రమణ కుమార్ కుటుంబ సభ్యులు భోజన వసతి కల్పించారు.. ఈ సందర్భంగా డా॥ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ ఇంత మంచి ఆలోచనతో ఆహారం అందజేసిన రమణ కుమార్, కుటుంబ సభ్యులు చేసిన సమాజ సేవకు మా ఆర్కే వారియర్స్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, చరణ్, శ్యాం బాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన టిడిపి నాయకులు

-గొర్రెల కాపరుల సంఘం ప్రసిడెంట్ గా కొండారెడ్డి ఎన్నిక,,



**ఎమ్మిగనూరు, ఆగస్టు 04 వార్త ప్రభ** గొర్రెల పెంపకందారుల సహకార సంఘం గ్రామ ప్రసిడెంట్ గా గొల్ల పెద్ద కొండరెడ్డీ వైస్ ప్రసిడెంట్ గా బోయ ఈరయ్య ఏకగ్రీవంగా పశువుల డాక్టర్ హేమంత్ ఆధ్వర్యంలో ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ గొర్రెల కాపరి సహకార సంఘం ఎన్నికైన సందర్భంగా టీడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, టిడిపి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, అధ్యక్షతన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నీ శాలువా దండతో శుభాకాంక్షలు తెలిపారు.నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన గొర్రెల సంఘం ప్రసిడెంట్ గొల్ల పెద్ద కొండరెడ్డి వైస్ ప్రసిడెంట్ బోయ ఈరయ్య, పాలకవర్గ సభ్యులు పెద్ద సోమన్న, ఈ ఈరన్న,ఈ. ఊరుకుంద గౌడ్, గాదిలింగప్ప, బజరి,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలరాజు, మాజీ వైస్ సర్పంచ్ తాయన్న, రాముడు, అర్జున్ యాదవ్, ధనుంజయ్, తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు మైత్రీ సాయం!!!

**మచిలీపట్నం సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి )**మచిలీపట్నం బుధవారం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విజయవాడ పరిసర ప్రాంతాల ప్రజలకు సహాయార్థం మచిలీపట్నం నుండి మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 1000 మంది ప్రజలకు, 50 వేల రూపాయల విలువ గల ఆహార పదార్థాలు రైస్,పాలు, బ్రెడ్,పండ్లు, బిస్కట్ పాకెట్స్, త్రాగునీరు మొదలైన వస్తువులు ఫౌండేషన్ బృందం ద్వారా పంపిణీ చేశారు. స్వయంగా బందరు నుండి తోట్లవల్లూరు మండలం లంక గ్రామాలకు వెళ్లి వితరణ చేశారు . మైత్రీ ఫౌండేషన్ పిలుపు మేరకు



దాతల సహకారంతో నిన్న రాత్రి నుండి స్థానిక కే ఎన్ హెచ్ బాయ్స్ హాస్టల్ నందు రుచికరమైన ఆహారాన్ని తయారుచేసి వాటిని ప్యాక్ చేసి 2 వాహనాల లో ఎక్కించుకుని 12 మంది బృందంగా ఏర్పడి మారుమూల లంక గ్రామాలలో ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమం ను జనసేన నాయకులు బండి రామకృష్ణ పచ్చ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. మైత్రీ ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు సాయం అందించడం జరిగిందని, గతంలో కూడా మైత్రీ ఫౌండేషన్ అనేక రకాలుగా సేవా ను గుర్తు చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతీ ఒక్కరూ కూడా తమకు తోచిన విధంగా సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, కార్యదర్శి రాధాకృష్ణ, కోశాధికారి శ్రవణం శివ, సహకార్యదర్శి రమాదేవి, సభ్యులు కనకరాజు,చెంచయ్య,ప్రసాద్,దీప్తి, వక్క%శీ%టి రమాదేవి,అనిల్,శేషు, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో దాతృత్వాన్ని చాటుకోవాలి

**- సంకాబత్తుల వెంకట్ ' చైర్మన్ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ**

**గన్నవరం, సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి).**ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో దాతృత్వాన్ని చాటుకోవాలని



హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఉ ంగుటూరు మండలం వెల్దిపాడు గ్రామంలో వరద బాధితులకు బుధవారం నాడు ఆహర పదార్థాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్,అఖిల భారత శ్రీకృష్ణ దేవరాయల సంఘం నేషనల్ కన్వీనర్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వలన ప్రజల గజగజలాడారని వారి జీవనాధారం కూడా అస్తవ్యస్తంగా తయారు అయ్యిందని ఈ క్లిష్టమైన సమయంలో వరద బాధితులకు అండగా నిలవడం అవసరమని ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ప్రకృతి విలయతాండవం వలన ప్రజలు సర్వం కోల్పోయి చాలా ఇబ్బందులు పడుతున్నవారని మానవత్వంతో సామాజిక బాధ్యతతో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో చేయూతను అందిస్తున్నామని,అవకాశం ఉన్నవారు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి మీ ప్రాంతాల్లో సహకారాలు అందించి మానవత్వాన్ని చాటుకోవాలని వెంకట్ పిలుపునిచ్చారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల్లో నిరంతరం ఉండి అందరికీ సేవలు అందేలా స్వయంగా అత్యద్భుతమైన పర్యవేక్షణ చేస్తున్నారని,ప్రభుత్వ అధికారులు రాత్రి,పగలు తేడా లేకుండా నిరంతరం ప్రజలకు సేవలు చేస్తున్నారని,అంతేకాకుండా మా హెల్పింగ్హ్యాండ్స్ సొసైటీ వంటి పలు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలకు మాటలు చాలవని,వరధ బాధితులకు సహాయం చేయడానికి మానవత్వంతో ఎంతోమంది ముందుకు వస్తున్నారని,మనమంతా కలిసికట్టుగా పని చేస్తే విపత్తును ఎదుర్కొవడం కష్టం కాదని వెంకట్ అన్నారు.కష్టకాలంలో వెల్దిపాడు గ్రామం ప్రజలకు ఆహార పదార్థాలు అందించిన హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ కి సర్పంచ్ లాం నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సి.పి.యం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు,జిల్లా అధ్యక్షులు టి.వి.లక్ష్మణ స్వామి,మాజీ యం.పీ.టీ.సి పిల్లి మహేశ్ సచివాలయం సెక్రటరీ శేషు,వి.ఆర్.ఓ జోసఫ్ తంభి మరియు సభ్యులు బావిశెట్టి ప్రదీప్, బండి కిషోర్ కుమార్,చందు,చదలవాడ వెంకటేశ్వర రావు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలు వరద బీభత్సంతో కూలిన రంగాపురం అంబేద్కర్ గురుకులం ప్రహారీ గోడలు





**రెడ్డిగూడెం సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**రెడ్డిగూడెం మండల వ్యాప్తంగా ఇటీవల జరిగిన వరద బీభత్సమ్ వలన అనేక చోట్ల చెరువు లకు గండ్లు పడి ఆర్ అండ్ బి రహదారి కోతకు గురైయింది.మైలవరం నుండి విస్సన్నపేట వెళ్లే దారిలో పాత నాగులూరు వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యి రాకపోకలు స్థంబించి పోయాయి.రంగాపురంఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరదలు ముంచెత్త దంతో రంగాపురం గురుకుల పాఠశాల గోడలు దెబ్బతిని పడిపోయి వరద నీరు గురుకుల పాఠశాలను ముంచేతడంతో కూలిపోయిన గోడలను, వరద నీరు చేరిన ప్రాంతాలను స్థానిక మండల టిడిపి నేతలు పరిశీలించారు.రహదారి ని గోడలు పునర్నిర్మానం చేసేలాగా ప్రయత్నిస్తామని టిడిపి నేతలు అన్నారు.

## నూతన ఎస్ఐ ను కలిసిన తెదేపా నాయకులు



**పొదలకూరు సెప్టెంబర్ 04 (వార్తాప్రభ)** ఇటీవల ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఎండీ హనీఫ్ ను పట్టణ తెదేపా నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.శాలువాతో సత్కరించి స్వీట్ బాక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున నాయుడు బక్కయ్య నాయుడు ప్రసాద్ కృష్ణ వెంకట రమణయ్య విఘ్నేశ్వర పురం కాలనీ తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల బాలుర వసతి గృహానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేయూత!!!



**మచిలీపట్నం సెప్టెంబర్ 4: :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం లో వివిధ పాఠశాలలో చదువుతున్న ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 140 మందికి వసతి గృహం నిర్వహిస్తున్నారు. అయితే విద్యార్థులకు సీలింగ్ ఫ్యాన్లు, దోమతెరలు, ఆర్వో వాటర్ ప్లాంట్, సీసీ కెమెరాలు ఏర్పాటు అవసరముందని మీడియా గ్రూపులో ఇచ్చిన వార్తకు మచిలీపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ బ్యాంకింగ్ ఆఫీస్ స్పందించింది. బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ ఎస్. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బ్యాంక్ సిబ్బంది వసతి గృహం నిర్వాహకులు ఆరు సీలింగ్ ఫ్యాన్లు ఆరు రూములకే కావాల్సిన దోమతెరలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగస్తులు అధికారులు కలిసి ఉచితంగా అందించారు. నిరంతరం బ్యాంకింగ్ రంగంలో ఉండే అధికారులు విద్యార్థులకు కావలసిన అవసరాలను గుర్తించి తక్షణమే సహాయం అందించినందుకు, విద్యార్థులు హాస్టల్ వార్డెన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ బ్యాంకింగ్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు

## గురుదేవులు పూజ్యులు



విద్య నేర్పే గురువు
బడిలో జ్ఞాన తరువు
జీవితాలను దిద్ది
చూపు చక్కని తెరువు
పూజనీయుడు గురువు
మస్తకాలకు ఎరువు
సరస్వతీ పుత్రుడు
విజ్ఞానానికి నెలవు
గురువు బాలల కోట
సేదదీర్చే తోట
అమృతం కురుస్తుంది
ఉపాధ్యాయుని నోట
వెలుగులీను భానుడు
చక్కనైన చంద్రుడు
గురువే లోకంలో
శరణమే బ్రతుకులో

**-గద్వాల సోమన్న**
9966414580

## విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్ధారణ

**చేజర్ల సెప్టెంబర్ 04 (వార్తాప్రభ)** ఆదూరుపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల



నందు ఆప్తాలజిస్ట్ అసిస్టెంట్ శశికళ ద్వారా విద్యార్థులకు బుధవారం కంటి పరీక్షలు నిర్ధారించడం జరిగింది. అందులో భాగంగా 452 మంది విద్యార్థులకు కంటి పరీక్షల నిర్ధారించగా వారిలో అవసరమైన వారికి డిస్టిక్ బ్లైండ్ కంట్రోల్ సొసైటీ నెల్లూరు వారి ద్వారా కంటి అద్దములు 36 మంది పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయుటకు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదూరుపల్లి బాలిక గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శైలజ కుమారి చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నవీన్ సిహెచ్ఓ మంజుల ఎమ్ఎల్పిహెచ్ కవిత ఉమామహేశ్వరి స్టాఫ్ నర్స్ ఎం. నాగరత్నమ్మ మరియు స్కూలు సిబ్బంది పాల్గొనడం జరిగినది

# ప్రాణాంతక వెస్ట్ నైల్ వైరస్ వ్యాప్తి.. అధికారుల నిర్లక్ష్యం అంటూ సెవిల్లే నివాసితులు నిరసన



సమస్త మానవాళిపై వైరస్ లు పగబట్టినట్లు ఉన్నాయి. కరోనా వైరస్ వెలుగులోకి వచ్చింది మొదలు.. గత నాలుగేళ్ల నుంచి ఒక వైరస్ తర్వాత ఒకటి మేమున్నామంటూ మళ్ళీ వెలుగులోకి వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రకరకాల వైరస్ లు సోకి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కరోనా వైరస్ సృష్టించిన విధ్వంసం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రపంచాన్ని ఇప్పుడు రెండు వైరస్ లు వణికిస్తున్నాయి. అయితే స్పానిష్ లో వెస్ట్ నైల్ వైరస్ ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు నిరసన చేశారు. ఈ వేసవిలో దక్షిణ స్పానిష్ ప్రావిన్స్‌లో ఐదుగురు ప్రాణాలను బలిగొన్న వెస్ట్ నైల్ వైరస్ నివారణ కోసం బలమైన చర్య తీసుకోవాలని సెవిల్లెలోని నివాసితులు నిరసనను నిర్వహించారు. ఈ వెస్ట్ నైల్ వైరస్ సాధారణంగా దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వైరస్ ఉన్న పక్షులను దోమలు కుట్టిన తర్వాత ఆ దోమ మనుషులకు కుడితే ఈ వ్యాధి మానవులకు వ్యాపిస్తుంది. చాలా అరుదుగా ఈ వైరస్ రక్తమార్పిడి, అవయవ మార్పిడి లేదా గర్భం, ప్రసవం లేదా తల్లిపాలు ఇచ్చే సమయంలో తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తుంది, అయితే ఇది నేరుగా ఒకరి నుంచి మరొకరి వ్యాపించదు. సెవిల్లె సమీపంలోని దిగువ గ్వాడల్‌క్వివిర్ వ్యాలీ ప్రాంతం మరణించిన వారితో సహా మొత్తం 61 ఈ వెస్ట్ నైల్ వైరస్ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఈ వెస్ట్ నైల్ వైరస్ వ్యాప్తి అనూహ్యంగా తీవ్రంగా ఉంది. 2020 తర్వాత రెండవ అత్యధిక వైరస్ బాధితులు నమోదయ్యారు. 76 వెస్ట్ నైల్ వైరస్ కేసులు నమోదు కాగా ఎనిమిది మంది మరణించినట్లు %దీదీజ% నివేదిక తెలిపింది. నైల్ వైరస్ అరికట్టేందుకు మరింత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సాయంత్రం సెవిల్లేలోని ఇస్లా మేయర్‌లో నిరసన ప్రదర్శన జరిగింది. నైల్ వైరస్ వ్యాప్తిని నిరోధించాలంటూ నినదించారు. ఈ వైరస్‌ను విజృంభించకుండా అధికారులు తమ ప్రయత్నాలను తీవ్రతరం చేయాలని కోరారు. ప్రజల నిరసనపై అండలూసియన్ ప్రాంతీయ ప్రభుత్వం స్పందిస్తూ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. వైరస్ వ్యాప్తిని ఎదుర్కోవడానికి ప్రావిన్సులు, మునిసిపాలిటీల మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తామని వెల్లడించింది. ఈ వేసవిలో నైలు వైరస్ బారిన పడిన 86 ఏళ్ల వృద్ధురాలు గ్రెనడా రొమెరో రూయిజ్ బంధువులు స్థానిక అధికారులపై తమ ఆగ్రహం వ్యాప్తం చేస్తూ అధికారుల పనీరుపై నిరాశను వ్యక్తం చేశారు. సమీపంలోని వరి పొలాల్లో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోని అధికారులను ఈ వైరస్ వ్యాప్తికి బాధ్యులుగా ప్రజలు చెబుతున్నారు. వైరస్ వ్యాప్తిలో అధికారులు పాత్ర పోషించించారని ఆరోపిస్తున్నారు. గ్వాడల్‌క్వివిర్ లోయలోని విస్తారమైన చిత్తడి నేలలు, వరి పొలాలు దోమలకు అనువైన సంతానోత్పత్తి స్థలాలని కనుక ఇక్కడ దోమలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే దోమలు.. వెస్ట్ నైల్ వైరస్‌ను పక్షుల నుంచి మానవులకు, యు ఇతర క్షీరదాలకు ప్రసారం చేస్తాయని చెబుతున్నారు. స్పానిష్ నేషనల్ రీసెర్చ్ కౌన్సిల్ , డోనానా బయోలాజికల్ స్టేషన్‌లోని పరిశోధకుడు జోర్డి ఫిగ్యురోలా ఈ సంవత్సరం ఈ వైరస్ వ్యాప్తికి శీతాకాలం, వసంతకాలం కారణమని పేర్కొన్నారు. అంతేకాదు ఈ వైరస్ వ్యాప్తి కొనసాగే అవకాశం ఉందని ఫిగ్యురోలా హెచ్చరించారు. పశ్చిమ స్పానిష్ ప్రాంతం ఎక్స్‌ట్రీమదురాలో 17 వెస్ట్ నైల్ వైరస్ కేసులు నమోదయ్యాయి. సుమారు 20% కేసులు తలనొప్పి, అధిక జ్వరం, చర్మంపై దద్దుర్లు వంటి తీవ్రమైన లక్షణాలను కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. అరుదైన సందర్భాల్లో ఈ వెస్ట్ నైల్ వైరస్ ప్రాణాంతకం కావచ్చు. ముఖ్యంగా వృద్ధులలో.. 5% కంటే తక్కువ కేసులను ప్రభావితం చేస్తుంది. వ్యాప్తిని ఎదుర్కోవడానికి, నిపుణులు త్రిముఖ విధానాన్ని సూచిస్తున్నారు.దోమల వృద్ధిని నిరోధించడానికి నిటి నిల్వను తొలగించడం, పర్యావరణ అనుకూల లార్విసైడ్లను ఉపయోగించడం. సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించడానికి వ్యక్తిగత రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం.

# ముంచుకొస్తున్న మరో ముప్పు.. దోమల ద్వారా మరో ప్రాణాంతక వైరస్



ప్రపంచవ్యాప్తంగా కరోనా సృష్టించిన విలయాన్ని ఎవరూ మర్చిపోరు. ఆ దెబ్బకు ఎవరైనా వైరస్ అంటే వణికిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే తాజాగా ట్రిపుల్ ఈ మస్కిటో వైరస్ ప్రపంచాన్ని భయపెడుతుంది. దోమల ద్వారా సంక్రమించే ఈ అరుదైన వైరస్‌తో ద్వారా యునైటెడ్ స్టేట్స్‌లో ఓ వ్యక్తి మరణించాడు న్యూ హాంప్‌షైర్‌లోని అధికారులు ఈ మరణాన్ని అధికారికంగా ప్రకటించారు. %ుతీఅజూశ్రీవ జు వీశీంనబఞశీ ఎఅతీబం%: ముంచుకొస్తున్న మరో ముప్పు.. దోమల ద్వారా మరో ప్రాణాంతక వైరస్ ప్రపంచవ్యాప్తంగా కరోనా సృష్టించిన విలయాన్ని ఎవరూ మర్చిపోరు. ఆ దెబ్బకు ఎవరైనా వైరస్ అంటే వణికిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే తాజాగా ట్రిపుల్ ఈ మస్కిటో వైరస్ ప్రపంచాన్ని భయపెడుతుంది. దోమల ద్వారా సంక్రమించే ఈ అరుదైన వైరస్‌తో ద్వారా యునైటెడ్ స్టేట్స్‌లో ఓ వ్యక్తి మరణించాడు న్యూ హాంప్‌షైర్‌లోని అధికారులు ఈ మరణాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ వైరస్‌ను అధికారికంగా ఈస్టర్న్ ఈక్విన్ ఎన్‌సెఫాలిటిస్ వైరస్ (ఈఈఈవీ) అని పిలుస్తారు. దీనిని "ట్రిపుల్ ఈ" అని కూడా పిలుస్తారు. ఈ వైరస్‌ను మొదటిసారిగా 1938లో మసాచుసెట్స్‌లోని గుర్రాల్లో గుర్తించారు. మసాచుసెట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నుంచి వచ్చిన డేటా ఆధారంగా రాష్ట్రంలో 118 మందికి రాగా 64 మంది ఈ వైరస్ కారణంగా మరణించారు. ఈ నేపథ్యంలో ట్రిపుల్ ఈ వైరస్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఉత్తర అమెరికా, కరేబియన్ ప్రాంతాల్లో ఎక్కువ మంది ఈ వైరస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలోని పక్షులు, దోమల కారణంగా వైరస్ వ్యాప్తి అధికంగా ఉంటుందని యేల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో అసోసియేట్ రీసెర్చ్ సైంటిస్టులు చెబుతున్నారు. అంతేకాకుండా బ్లాక్-టెయిల్డ్ దోమ ఈ వైరస్‌కు ప్రధాన క్యారియర్‌గా ఉంటుంది. ప్రధానంగా తూర్పు యూఎస్, మెక్సికో, కరేబియన్ ప్రాంతాల్లో ఈ వైరస్‌ను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ వైరస్ సాధారణంగా చిత్తడి నేలల్లో ఉండే పక్షులలో వ్యాపిస్తుంది. ముఖ్యంగా దోమలు ఆ పక్షిని కుట్టాక మనషులను కుడితే వైరస్ వ్యాప్తి చెందుతుంది. ఈ వైరస్ వచ్చిన వారికి అకస్మాత్తుగా చలి జ్వరం వస్తుంది. అలాగే తలనొప్పి, వాంతులు, విరేచనాలు, మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తాయి. మగతతో పాటు ఒక్కోసారి మెదడు వాపు వచ్చే అవకాశం ఉంటుంది.2024లో యునైటెడ్ స్టేట్స్‌లో ఐదుగురు ఈఈఈవీ వైరస్‌కు గురయ్యారు. మసాచుసెట్స్, న్యూజెర్సీ, వెర్మోంట్, విస్కాన్సిన్, న్యూ హాంప్‌షైర్ ప్రాంతాల్లో ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి. మసాచుసెట్స్‌లోని ఆక్స్‌ఫర్డ్‌లో ఆగస్టు మధ్యలో 80 ఏళ్ల వ్యక్తికి సోకింది. మానవుల్లో ఈఈఈ చాలా అరుదు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ డేటా ప్రకారం 2003 నుంచి 2023 వరకు యూఎస్ అంతటా 196 కేసులు నమోదయ్యాయి.

# వినాయక చవితి స్పెషల్ ప్రసాదాలు.. ఎలా చేయాలంటే.?



వినాయక చవితి అంటే మొదటిగా గుర్తివచ్చేవి బొరి గణనాధుని విగ్రహాలు, అంబరానంటే సంబరాలు. వీటి తర్వాత అత్యంత ముఖ్యమైనవి బొజ్జగణపయ్య గణపయ్య పెట్టిన ప్రసాదాలే. లంబోదరుడు భోజనప్రియుడు.. ఆయనకు ఇష్టమైన ప్రసాదాలు తయారు చేసి.. అందిస్తే కోరిన కోరికలు నెరవేరుస్తాడు. మరి గణపతికి ఇష్టమైన ప్రసాదాలేంటో.. వాటిని ఎలా తయారు చేయాలో చేసేద్దాం రండి.. గణనాధునికి అత్యంత ప్రీతికరమైన నైవేద్యం పాల ఉండ్రాళ్ల తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యపు పిండి : కప్పున్నర, పాలు : 2 1/2 కప్పులు, చక్కెర : 100 గ్రా, యాలకుల పొడి : చిటికెడు, సాబుదానా(సగ్గుబియ్యం) : 3 టేబుల్ స్పూన్స్, నూనె : పావు టీస్పూన్. ఒక గిన్నెలో తగినన్ని(ఒక కప్పు బియ్యం పిండికి రెండు కప్పులు)నీళ్లు, నూనె పోసి మరిగించాలి. అందులో బియ్యపు పిండి వేసి ఉండలు లేకుండా కలిపి కొద్దిగా చేతులకు నూనె రాసుకొని పిండిని చిన్న ఉండలుగా చేసుకొని పక్కన పెట్టుకోవాలి. తర్వాత ఇడ్లీ పాత్రలో కొన్ని నీళ్లు పోసి పక్కన పెట్టిన ఉండలను ఆవిరి మీద వీటిని ఉడికించిన తర్వాత ఈ లోపు గిన్నెలో పాలు పోసి మరిగించాలి. తర్వాత పాలల్లో సాబుదానా ఓ పావుగంట నానబెట్టుకోని చక్కెర, యాలకుల పొడి వేసి సన్నని మంటమీద పది నిమిషాలు ఉడికించాలి. కొద్దిగా బియ్యం పిండి వేసి చిక్కగా అయ్యేలా చూడాలి. ఆ తర్వాత ఉడికించిన ఉండ్రాళ్లను వేసి సన్నని మంట మీద నాలుగు నిమిషాలు ఉంచి దించేయాలి. గణేశునికి ఇష్టమైన చింతపండు పులిహోరకి కావాల్సినవి : బియ్యం : ఒక కప్పు, చింతపండు: కొద్దిగా, పసుపు : ఒక టేబుల్ స్పూన్, పల్లీలు : 3 టేబుల్ స్పూన్స్, ఆవాలు : ఒక టీ స్పూన్, శెనగపప్పు : ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర : ఒక టేబుల్ స్పూన్, ఎండు మిరపకాయలు : 4, నూనె, ఉప్పు : తగినంత, పచ్చిమిర్చి-4, మిరియాలు- ఒక టేబుల్? స్పూన్? కరివేపాకు-తగినంత. మొదటిగా చింతపండును వేడి నీళు పోసి నానబెట్టాలి. తర్వాత బియ్యాన్ని కడిగి కాసేపు నానబెట్టిన తర్వాత అన్నం కొంచెం పొడిపొడిగా వండాలి. తర్వాత ఒక పెద్ద గిన్నెలో చింతపండు రసం, కొన్ని నీళు, నాలుగు పచ్చిమిర్చి, కొన్ని మిరియాలు, పసుపు, కొద్దిగా ఉప్పు, కొద్దిగా నూనె పోసి.. చిక్కగా ఉడికించాలి. ఈలోపు కడాయిలో నూనె పోసి ఆవాలు, శెనగపప్పును వేయించి ఇందులోనే జీలకర్ర, పల్లీలు, ఎండుమిరపకాయలు, కరివేపాకు వేసి ఒక నిమిషం పాటు వేగిన తర్వాత ప్లేట్?లోకి తీసుకోవాలి. తర్వాత పులిహోర కలపడానికి వీలుగా ఉండే ప్లేట్? తీసుకుని అందులో ఉడికించిన అన్నం, కొద్దిగా నూనె, కొంచెం పసుపు వేసి కలుపుకోన్న తర్వాత దానిలో ఉడికించిన చింతపండు రసం, ఉప్పు తగినంత వేసుకుని మరొకసారి కలుపుకోవాలి. తర్వాత అంతకుముందు నూనెలో వేయించుకున్న పల్లీలు, జీలకర్ర, శెనగపప్పు, ఆవాలు, ఎండుమిరపకాయలు, కరివేపాకును వేసి బాగా కలపాలి. మోదక్ కూడా పెట్టవచ్చు. దీనికి కావాల్సిన పదార్థాలు : బియ్యపు పిండి : ఒక కప్పు, నెయ్యి : 3 టీస్పూన్స్, బెల్లం తురుము : ఒక కప్పు, కొబ్బరి తురుము : 2 కప్పులు, యాలకులు : 3,ఉప్పు : చిటికెడు. ముందుగా కడాయిలో నెయ్యి, బెల్లం, కొబ్బరి తురుము వేసి కాలుతూ అవసరమైతే కొద్దిగా నీళ్లు పోసి అందులో యాలకులు వేసి రెండు నిమిషాలు ఉంచి దించేయాలి. తర్వాత ఒక గిన్నెలో నీళు పోసి మరిగించి దానిలో ఉప్పు, నెయ్యి వేసి కాసేపు ఉంచి దించి చల్లారక ముందే బియ్యం పిండి వేసి ఉండలు కట్టకుండా పూరీ పిండిలా కలుపుకోని దీన్ని చిన్న ఉండలుగా చేసి పెట్టుకోవాలి. వీటిని చిన్న దొప్పలా చేసుకోని దీంట్లో బెల్లం మిశ్రమాన్ని ఉంచి మళ్లీ బంతిలా లేదా మనకు నచ్చిన రీతిలో ముదుచుకోవచ్చు. తర్వాత ఇడ్లీ పాత్రలో ఒక గుడ్డ వేసి సిద్ధం చేసిన మోదక్?లను సుమారు పది నిమిషాల పాటు ఆవిరి ఉడికించి గణపయ్యకు నైవేద్యంగా పెట్టాలి. రవ్వలడ్డుకి కావాల్సిన పదార్థాలు బొంబాయి రవ్వ : ఒక కప్పు, చక్కెర : ఒక కప్పు, ఎండు కొబ్బరి పొడి : అర కప్పు, పాలు : పావు కప్పు, యాలకులు : 4, నెయ్యి : 3 టేబుల్ స్పూన్స్, జీడిపప్పు : 10, కిస్మిస్ : 10. చక్కెర, యాలకులను మిక్సీలో వేసి మెత్తటి పొడిగా గ్రైండ్ చేసుకోని పక్కన పెట్టాలి.తర్వాత కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి కిస్మిస్, జీడిపప్పులను గోల్డెన్? కలర్? వచ్చేవరకు వేయించుకోని ఓ ప్లేటులోకి తీసి పక్కన పెట్టాలి. అదే బాండీలో మిగతా నెయ్యి వేసి స్లిమ్?లో రవ్వ రవ్వ రంగు మారే వరకు వేయించుకోవాలి. తర్వాత పక్కన పెట్టిన చక్కెర, యాలకుల పొడి, వేయించుకున్న కిస్మిస్?, జీడిపప్పులను వేసి బాగా కలిపి చివరగా పాలు వేసి మరికొద్దిసేపు కలుపుకోని స్టౌ మీది నుంచి దించి వేడిగా ఉన్నప్పుడే చేతికి నెయ్యి రాసుకొని లడ్డూలు చేసుకోవాలి. చల్లగా అయితే లడ్డూలు చేయడం కష్టం. స్వీట్ పొంగల్‌కి కావాల్సిన పదార్థాలు బియ్యం : అర కప్పు, పెసరపప్పు: అర కప్పు, బెల్లం తురుము : అర కప్పు, యాలకుల పొడి : చిటికెడు, పచ్చ కర్పూరం : చిన్నది, నెయ్యి : 3 టేబుల్‌స్పూన్, జీడిపప్పు : 12, కిస్మిస్ : 12, లవంగాలు : 2, ఎండు కొబ్బరి ముక్కలు : 2 టేబుల్ స్పూన్స్. కుక్కర్‌లో పెసరపప్పు వేయించుకొని ఇందులోనే బియ్యం పోసి కలిపి బాగా కలిపి, నీళ్లు పోసి రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత పెద్ద గిన్నెలో బెల్లం, నీళ్లు పోసి సన్నని మంటమీద చిక్కగా పాకంలా చేసుకొని పక్కన ఉంచాలి. ముందుగా ఉడికించి పెట్టుకొన్న అన్నం, పెసరపప్పును మరీ మెత్తగా కాకుండా పప్పు గుత్తితో మెదిపి బెల్లం పాకం, యాలకుల పొడి వేసి బాగా కలిపి స్టౌ మీద పెట్టి సన్నని మంటమీద రెండు నిమిషాలు ఉంచాన తర్వాత నెయ్యి వేసి కలపాలి. ఇది అయ్యేలోపు.. చిన్న కడాయిలో నెయ్యి వేసి జీడిపప్పు, కిస్మిస్, లవంగాలు, కొబ్బరి ముక్కలను వేసి వేయించుకోవాలి. వీటన్నింటిని ఉడుకుతున్న పొంగల్‌లో వేసి రెండు నిమిషాలు ఉంచి దించేస్తే సరి. దించేముందు పచ్చ కర్పూరం వేసి కలపాలి. బొంబాయి రవ్వ : ఒక కప్పు, చక్కెర : 3/4 కప్పు, యాలకులు : 3, నెయ్యి : 5 టేబుల్‌స్పూన్స్, నూనె : తగినంత రవ్వ అప్పాలు తయారీకి కావాల్సిన పదార్థాలు. ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్లు పోసి మరుగుతున్నప్పుడు.. కొద్దిగా నెయ్యి వేసి రెండు నిమిషాల తర్వాత రవ్వ వేసి ఉండలు కట్టకుండా కలిపి సన్నని మంటమీద 5 నిమిషాలు మూత పెట్టి ఉంచి దించేయాలి. కాస్త చల్లారనిచ్చి చక్కెర, యాలకుల పొడి వేసి కలపాలి. దీన్ని మళ్లీ స్టౌ మీద పెట్టి సన్నని మంట మీద రెండు నిమిషాలు ఉంచాలి. కలిపినప్పుడు తప్ప.. మిగతా సమయంలో మూత పెట్టే ఉంచి ఐదు నిమిషాలు తర్వాత దించేయాలి. ఆ తర్వాత వీటిని చిన్న ఉండలుగా చేసి చేతికి నెయ్యి రాసుకొని వీటిని అప్పాల్లా ఒత్తుకోవాలి. ఇలా పిండి మొత్తం చేయాలి. ఆ తర్వాత బాండీలో నూనె పోసి అప్పాలను బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.

# శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్.. స్వామిని దర్శించుకుంటే చాలు.. భక్తులకు అడిగినన్నీ లడ్డూలు



తిరుమల శ్రీవారి లడ్డూ జారీలో తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చింది. పవిత్రమైన లడ్డు ప్రసాదం భక్తుడికే అందేలా చర్యలు తీసుకుంది. ఆధార్ లింక్‌తో దుర్వినియోగం కాకుండా లడ్డుల పంపిణీలో మార్పులు తీసుకొచ్చింది. దర్శనం చేసుకునే భక్తుడు సంతృప్తి చెందేలా లడ్డూలను విక్రయిస్తున్న టీటీడీ దళారీల చేతికందకుండా కట్టడి చేసింది. శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని కొనుగోలు శుభకార్యాల్లో స్టేటస్‌గా పంపిణీ చేస్తున్నవారికి కళ్లెం వేసింది. తిరుమల లడ్డు.. శ్రీవారి భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైంది. వెంకన్న దర్శనం తర్వాత భక్తులు అంతటి ప్రాధాన్యతను ఇచ్చే లడ్డు ప్రసాదం ఈ మధ్య దళారీల చేతిలో దుర్వినియోగం అవుతున్నట్లు టీటీడీ గుర్తించింది. ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలలో మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా టీటీడీ పలు నిర్ణయాలను తీసుకుంటుంది. ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్న టీటీడీ, దళారీ వ్యవస్థపై దృష్టి పెట్టింది. శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులు దళారులు చేతిలో మోసపోకుండా కొరడా జులిపిస్తున్న టీటీడీ, లడ్డూ ప్రసాదం పొందే భక్తులకు ఆధార్ కంపల్సరీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే శ్రీవారి లడ్డు ప్రసాదం అదనంగా పొందే భక్తులు ఆధార్ కార్డు సమర్పించాలన్న నిబంధన తీసుకొచ్చింది. గతంలో శ్రీవారి భక్తులు అడిగినన్ని లడ్డూలు ఇస్తున్న టీటీడీ దళారీ వ్యవస్థ కొనసాగుతుందని, పవిత్రమైన లడ్డు ప్రసాదం దుర్వినియోగం అవుతోందని గుర్తించే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తోంది. శ్రీవారి లడ్డూ ప్రసాదం మిస్ యూజ్ అవుతుందని భావించి టీటీడీ తాజా నిర్ణయాన్ని తీసుకొచ్చింది. శ్రీవారి భక్తులకు మరింత పారదర్శకంగా లడ్డూ ప్రసాదాలు అందజేయాలనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతున్న టీటీడీ పాలకమండలి, దళారుల బెడదను అంతం కోసం తీసుకున్న నిర్ణయమంటోంది. దర్శనం టోకెన్లు లేని భక్తులకు ఆధార్ తో లడ్డూ ప్రసాదం జారీ చేస్తోంది. లడ్డు ప్రసాదం పంపిణీ పై నిరాధార ఆరోపణలను భక్తులు నమ్మవద్దని టీటీడీ చెబుతోంది. సామాన్య భక్తుల ప్రయోజనాల దృష్ట్యానే ఈ నిర్ణయం తీసుకున్ననంటున్న టీటీడీ పేర్కొంది. దర్శనం టోకెన్లు లేని భక్తులు లడ్డూ కౌంటర్లలో తమ ఆధార్ కార్డును నమోదు చేసుకుని రెండు లడ్డూలు పొందవచ్చని స్పష్టం చేస్తోంది. ఇందుకోసం లడ్డూ కాంప్లెక్స్ లో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసిన టీటీడీ, 48 నుండి 62 నెంబర్ల కౌంటర్లలో భక్తులు లడ్డూలు పొందేందుకు అవకాశం కల్పించింది. కొందరు దళారులు లడ్డూలను కొనుగోలు చేసి, భక్తులకు అధిక ధరల కట్టబెట్టినట్లు టీటీడీ గుర్తించి అరికట్టేందుకు టోకెన్ లేని భక్తులకు ఆధార్ పై రెండు లడ్డూలు మాత్రమే ఇవ్వాలని నిర్ణయించింది. భక్తులు కూడా ఇందుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తుంది టీటీడీ పాలక మండలి. ఇక శ్రీవారి లడ్డు ప్రసాదానికి ఆధార్ లింక్ చేయడంపై వస్తున్న విమర్శలపై ఈఓ శ్యామల రావు ఆరా తీశారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా గత రెండున్నర నెలల్లో పలు మార్పులు తీసుకొచ్చామని అందులో భాగంగానే లడ్డు ప్రసాదం దళారులకు అందకుండా చర్యలు చేపట్టామన్నారు. దళారీ వ్యవస్థను అరికట్టేందుకే లడ్డు జారీ విధానంలో మార్పులు చేశామన్నారు. పలు చోట్ల వివాహాల్లో కూడా శ్రీవారి లడ్డులను పంపిణీ చేస్తున్నారని, స్వామివారి లడ్డు ప్రసాదాన్ని పంచడం కొందరు స్టేటస్ గా భావిస్తున్నారన్నారు ఈఓ శ్యామల రావు. ప్రతిరోజూ 3.5 లక్షల లడ్డులను భక్తులకు విక్రయిస్తుంటే దర్శనం టోకెన్ లేని భక్తులే లక్ష లడ్డులను పొందుతున్నారన్నారు. లడ్డు పంపిణీ పై కొందరు పని గట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారన్నారని మండిపడ్డారు. దర్శనం చేసుకున్న భక్తులకు ఆధార్ కార్డుతో పని లేకుండా ఎన్ని లడ్డులైనా ఇస్తున్నామని ఈవో శ్యామలరావు అన్నారు. దర్శనం టికెట్ లేని భక్తులకు ఆధార్ కార్డుపై కేవలం రెండు లడ్డులను మాత్రమే ఇస్తామన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న టీటీడీ సమాచార కేంద్రాల్లో కూడా లడ్డులను భక్తులకు విక్రయిస్తున్నామన్నారు. సమాచారకేంద్రాల నుంచి కూడా లడ్డులకు భారీగా డిమాండ్ ఉందన్నారు ఈవో. టీడీలోని పలువురు అవుట్ సోర్సింగ్ సిబ్బంది కూడా లడ్డుల బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడారని, లడ్డులని అక్రమంగా విక్రయించిన వారిపై విచారణ జరుపుతున్నామన్నారు.



# ప్రభాస్ 'స్పిరిట్' రెండు కొత్త అప్‌డేట్స్!


ప్రభాస్ సలార్, కల్కి 2898 ఏడి సినిమాలతో బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాడు. వరుసగా రికార్డ్ స్థాయి వసూళ్లు సాధించిన ప్రభాస్ తదుపరి సినిమాలపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. రాజాసాబ్, ఫౌజీ, కల్కి 2, సలార్ 2 సినిమాలు ఇప్పటికే లైన్ లో ఉన్నాయి. అవే కాకుండా అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాల దర్శకుడు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ చేసేందుకు ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ప్రారంభం అయ్యింది. ఈ ఏడాది చివరి వరకు స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేస్తానంటూ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ గతంలో ప్రకటించాడు. స్పిరిట్ లో ప్రభాస్ ఎలా ఉంటాడు, ఎలాంటి నేపథ్యంలో సినిమా ఉంటుంది అనే ఆసక్తి అందరిలోనూ ఉంది. ఇప్పటికే సినిమా గురించి పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. తాజాగా మరో రెండు ఆసక్తికర అప్డేట్స్ ప్రచారం జరుగుతున్నాయి. సినిమాలో ప్రభాస్ ను రెండు విభిన్నమైన పాత్రల్లో చూడబోతున్నామట. ఒక పాత్ర మరీ వైల్డ్ ఎలిమెంట్స్ తో కూడి ఉంటుందని, ఒక పాత్ర సాఫ్ట్ గా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ఇక మరో ఆసక్తికర విషయం ఏంటంటే ఈ సినిమా మాఫియా నేపథ్యంలో సాగబోతుందట. కథ లో ప్రభాస్ పాత్ర గతంలో ఎప్పుడూ చూడనటువంటి మాఫియా డాన్ గా కనిపించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. సందీప్ రెడ్డి వంగ సినిమా అనగానే వైల్డ్ ఎలిమెంట్స్ ఇంకా రొమాన్స్ ఎక్కువ అనే విషయాలు గుర్తుకు వస్తాయి. స్పిరిట్ సినిమాలోనూ ప్రభాస్ ఫ్యాన్స్ ని సర్‌ప్రైజ్ చేసే విధంగా వైల్డ్ యాక్షన్ సన్నివేశాలు ఇంకా రొమాంటిక్ సన్నివేశాలు ఉండబోతున్నాయి అంటూ ఇప్పటికే ప్రభాస్ సన్నిహితులు చెబుతున్నారు. సందీప్ రెడ్డి వంగ గతంలో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ స్పిరిట్ సినిమా తనకు చాలా స్పెషల్, తప్పకుండా ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరు కూడా మెచ్చే విధంగా తీయాలని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. అన్ని అనుకున్నట్లు జరిగితే స్పిరిట్ సినిమా షూటింగ్ 2025 లో ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. సినిమా ను ఏడాదిలో పూర్తి చేసి 2026 లోనే సినిమాను విడుదల చేయాలని దర్శకుడు సందీప్ వంగ భావిస్తున్నాడు. ప్రస్తుతం ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ నేపథ్యంలో స్పిరిట్ కు ఎప్పటికి డేట్లు ఇస్తాడు అనేది తెలియాల్సి ఉంది. త్వరలోనే ప్రభాస్ రాసా సాబ్ విడుదలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అంతే కాకుండా సలార్ 2 ఇంకా కల్కి 2 సినిమాల షూటింగ్స్ విషయంలోనూ స్పష్టత రానుంది. ఇక హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న ఫౌజీ సినిమా విడుదల కూడా 2025 లో ఉండే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

# బాలయ్య సినిమాకి మెగాస్టార్ ప్రచారం!



నటసింహ బాలకృష్ణ హీరోగా నటించిన సినిమాకి మెగాస్టార్ చిరంజీవి ప్రచారం చేసారా? అంటే అవుననే విషయం ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. అప్పట్లో బాలకృష్ణ కథానాయకుడి సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన %-%ఆదిత్య 369%-% ఎలాంటి విజయం సాధించిందో తెలిసిందే. తెలుగు సినిమాకి కొత్త సాంకేతి కతను పరిచయం చేసిన సినిమా ఇది. బాలయ్య కెరీర్ లోనే ఓమైలురాయిలా నిలిచిన చిత్రం. ప్రయోగాలకు సైతం బాలయ్య వెనకడుగు వేయరని తొలిసారి ఆ సినిమాతోనే ప్రూవ్ చేసారు. అయితే ఈసినిమా ప్రచారానికి మెగాస్టార్ చిరంజీవి సైతం రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఈ సినిమా రిలీజ్ అనంతరం మరింత ప్రచారం కల్పించడం కోసం మేకర్స్ చిరంజీవిని అభ్యర్ధించడంతో ఆయన మీడియా ముందుకొచ్చి ప్రసారం చేసారుట. ప్రత్యేకంగా పిల్లల్ని, ఫ్యామిలీ ఆడియన్స్ ని ఆకర్షించడానికి చిరంజీవి లాంటి స్టార్ హీరో ఉంటే బాగుంటుందని భావించి నిర్మాత దూరదర్శన్ లో కొన్ని ప్రకటనలు, ప్రసారాలు చేయాలని ప్లాన్ చేసారు. చిరంజీవి తో ప్రచారం చేయిస్తే మరింత మంది ఆడియన్స్ థియేటర్ కి వచ్చి చూస్తారని భావించి నిర్మాత అడగ్గానే చిరజీవి వెంటనే ఒప్పుకున్నారుట. అలాగే ఆ సినిమాకి సంబంధించిన యాడ్ లోనూ నటించారుట. దూరదర్శన్ లో ఆ యాడ్స్ ఆ సినిమా కి ఎంతో మంచి ఫలితాలు తీసుకొచ్చాయని చెబుతున్నారు. అలా బాలయ్యకి చిరంజీవి ఆనాడే సహాయం చేసారు. ఇక ఇటీవలే బాలయ్య పేరిట జరిగిన స్వర్ణోత్స వేడుక కు చిరంజీవ గెస్ట్ గా విచ్చేసిన సంగతి తెలిసిందే. ఇదే వేదికపై %-%ఇంద్ర%-, -%సమరసింహారెడ్డి%-% లాంటి స్టోరీలో బాలయ్య-తాను హీరోలుగా నటించాలని అన్న ఆసక్తిని చిరు వ్యక్తం చేసారు. ఆ ఛాన్స్ ముందుగా బోయపాటికే కల్పించారు. మరి ఆ కాంబినేషన్ ని కలిపేది ఎవరు? అన్నది చూడాలి.

# రీ రిలీజ్ లైన్ లో మహేష్ డిజాస్టర్..



ప్రస్తుతం రీ-రిలీజ్ ట్రెండ్ టాలీవుడ్ లో జోరుగా నడుస్తోంది. రీరిలీజ్ అవుతోన్న సినిమాలకి ఫ్యాన్స్ అండ్ పబ్లిక్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. దీంతో పాత సినిమాలని మరల ఏదో ఒక వెకేషన్ కి 4K వెర్షన్ లో రీరిలీజ్ చేస్తున్నారు. ముఖ్యంగా స్టార్ హీరోల చిత్రాలని ఫ్యాన్స్ కోసం ప్రత్యేకంగా రీరిలీజ్ చేస్తున్నారు. వీటిలో కొన్ని సినిమాలు మంచి వసూళ్లని అందుకుంటున్నాయి. ఈ మధ్య సూపర్ స్టార్ మహేష్ పుట్టిన రోజు సందర్భంగా మురారి సినిమాని రీరిలీజ్ చేశారు. ఈ సినిమాకి 9 కోట్ల వరకు కలెక్షన్స్ వచ్చాయి. తరువాత మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఇంద్ర సినిమాని 4%ఖ%లో రీరిలీజ్ చేశారు. దీనికి కూడా మంచి వసూళ్లు వచ్చాయి. తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు పురస్కరించుకొని గబ్బర్ సింగ్ సినిమాని రీరిలీజ్ చేశారు. ఈ సినిమాకి మొదటి రోజే 4 కోట్లకి పైగా కలెక్షన్స్ వచ్చాయి. తుఫాన్, వరద ప్రభావం ఉన్న కూడా గబ్బర్ సింగ్ సినిమాని థియేటర్స్ లో చూడటానికి ఫ్యాన్స్ తరలి వెళ్లారు. ఇదిలా ఉంటే ఇప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు డిజాస్టర్ మూవీ ఖలేజాని రీరిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారంట. మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ లో తెరకెక్కిన ఈ సినిమా థియేటర్స్ లో ప్రేక్షకులకి అస్సలు నచ్చలేదు. మహేష్ బాబు ఫ్యాన్స్ అయితే డిజప్పాయింట్ అయ్యారు. తరువాత టీవీలలో ఖలేజా సినిమాకి మంచి ఆదరణ లభించింది. ఓటీటీలో కూడా బాగా ఆకట్టుకుంది. ఈ సినిమాని ఇప్పటికే చాలా మంది ఒకటి కంటే ఎక్కువ సార్లు చూసి ఉంటారు. రీరిలీజ్ అవుతున్న వాటిలో స్టార్ హీరోల మాస్ మూవీస్ మాత్రమే ఎక్కువ ఆదరణ సొంతం చేసుకుంటున్నాయి.

# యంగ్ టైగర్ విరాళంపై స్పందించిన రేవంత్, లోకేష్!



వరద బాధిత కుటుంబాలకు అండగా నేను ఉన్నానంటూ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రి సహాయ నిధికి కోటి రూపాయలు విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏపీకి 50 లక్షలు, తెలంగాణ 50 లక్షలు చొప్పున విరాళం అందించారు. బాధిత కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్ధించారు. ఈ నేపథ్యంలో తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి, ఏపీ మంత్రి నారా లోకేష్ తారక్ విరాళంపై స్పందించారు. ఇరువురు ఎన్టీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ ప్రకటించిన విరాళం బాధితులకు ఎంతగోనా ఉపయోగ పడుతుందన్నారు. ఇక చిత్ర పరిశ్రమ నుంచి రెండు ప్రభుత్వాల సహాయ నిధికి భారీ ఎత్తున విరాళాలు అందుతోన్న సంగతి తెలిసిందే. తొలుత నిర్మాత అశ్వినీదత్ తన విరాళాన్ని ప్రకటించారు. ఆ తర్వాత తారక్ లైన్ లోకి వచ్చారు. దీంతో వరుస పెట్టి దర్శకులు, నిర్మాతలు, నటులు తమకు తోచిన సహాయం అందిస్తున్నారు. బాధితులకు అండగా అభిమానులు నిలవాలని, త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. ఇండస్ట్రీ నుంచి ఇంకా పెద్ద ఎత్తున విరాళాలు వచ్చే అవకాశం ఉంది. స్టార్ హీరోలు, దర్శక, నిర్మాతలు చాలా మంది స్పందించే అవకాశం ఉంది. కొంత మంది హైదరాబాద్ లో లేకపోవడం సహా విదేశాల్లో ఉండటంతో, బిజీ షెడ్యూల్ కారణంగా అందు బాటులోకి రాలేకపోతున్నట్లు తెలుస్తోంది. విపత్తుల సమయంలో చిత్ర పరిశ్రమ నుంచి సహాయం అనేది ఎప్పుడూ అందుతూనే ఉంటుంది. ఇటీవలే కేరళ విపత్తుపైనా పలువురు నటులు స్పందించి విరాళాలు అందించిన సంగతి తెలిసిందే.

# మెగా కోడలితో బిజినెస్ ఛాన్స్..డోంట్ మిస్!



ఉపాసన కొణిదెల ఫ్యామిలీ ఇంట ఓ గొప్ప కోడలే కాదు. అంతకు మంచి గొప్ప వ్యాపరవేత్త కూడా. అపోలో గ్రూప్ బాధ్యతలు మొత్తం ఆమె దగ్గరుండి చూసుకుంటారు. మంచి బిజినెస్ ఎంటర్ ప్రెన్యూనర్ గానూ ఆమెకి పేరుంది. అత్తమ్మ సురేఖని సైతం అత్తమ్మ కిచెన్ పేరుతో ఫుడ్ బిజినెస్ లోకి దించారు. అత్తమ్మ లో టెస్టీ వంటకాల ట్యాలెంట్ చూసి? అత్తమ్మని ఎందుకు దించకూడదని ఆలోచించి దించారు. ఇప్పుడా బిజినెస్ సక్సెస్ ఫుల్ గా నడుస్తోంది. ఇలా ఉపాసన తెలివితేటల్ని సరిగ్గా వినియోగించుకోగల్గితే అద్భుతాలు సృష్టించొచ్చు. ఉపాసన ఆ ప్రతిభను చూసే తాతయ్యలు, తండ్రి కుమార్తెకి అపోలో బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో తాజాగా ఉపాసన యువ మహిళలకు అదిరిపోయే ఆఫర్ ఇచ్చారు. ఉపాసన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ కాలేజీలో ఓ ఈవెంట్లో పాల్గొనగా అక్కడే విషయాన్ని రివీల్ చేసారు. ఎవరైతే హెల్త్ కేర్ రంగంలో బిజినెస్ చేయాలనుకుంటున్నారో? అలాంటి మహిళలు కోసం నేను ఎదురు చూస్తున్నాను. నేను మీ కోఫౌండర్ అవుతాను. మీ వ్యాపారంలో భాగస్వామిని అవుతాను. మేము మీకు సహాయం చేస్తాం. ఇదంతా ఎందుకంటే భారత్ లో హెల్త్ కేర్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు అని తెలిపారు. దానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. మహిళలు ఎదిగేందుకు, అభివృద్ధి చెందేందుకు ఓ వ్యవస్థను నిర్మించడానికి నాతో చేతులు కలపండి. మీ వ్యాపారం యెక్క ఉద్దేశం? అది ఎవరిపై ప్రభావం చూపుతుంది? మీ బిజినెస్ మన ప్లానెట్ కి ఎలాంటి పాజిటివిటీని ఇస్తుంది? నన్ను మీరు కో ఫౌండర్ గా ఎందుకు కోరుకుంటున్నారు? వంటి వివరాలు వెబ్ సైట్ లో సబ్మిట్ చేయండి. వ్యాపార రంగంలో రాణించలనుకునే మహిళలకు ఇది మంచి అవకాశం. వినూత్న ఐడియాలో ఉపాసని సంప్రదిస్తే ఆమెకు నచ్చితే ప్రోత్సహించే అవకాశం ఉంది కదా.

# అక్కడ ముగింపు... ఇక్కడ ఆరంభం!



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. చాలా కాలం తర్వాత అనీల్ మళ్లీ వెంకీలో రొమాంటిక్ హీరోని తట్టి లేపుతున్నాడు. ఇద్దరు భామల ముద్దుల ప్రియుడిగా హైలైట్ చేస్తున్నారు. ఇంట్లో ఇల్లాలు వంటిట్లో ప్రియురాలు అన్న తరహా లోనే సినిమా ఉంటుందని ప్రచారంలో ఉంది. మాజీ ప్రేయసి, అందమైన భార్య మధ్య నలిగిపోయే హీరోగా వెంకటేష్ కనిపిస్తారని సమాచారం. ఇదొక ట్రయాంగిల్ లవ్ కమ్ క్రైమ్ స్టోరీగా మలుస్తున్నాడు. నెల రోజులుగా రెండవ షెడ్యూల్ పొల్లాచ్చిలో జరుగుతోంది. తాజాగా ఆ షెడ్యూల్ పూర్తయింది. ఇందులో రెండు పాటల చిత్రీకరణ సహా కొన్ని కీలక సన్నివేశాలు పూర్తి చేసారు. ఇందులో వెంకటేష్, ఐశ్వర్యా రాజేష్, మీనాక్షి చౌదరి సహా ప్రధాన తారగణ మంతా పొల్గొంది. పొల్లాచ్చిలో ముగ్గురి మధ్య కొన్ని రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమచారం. సినిమాలో ఈ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అలాగే కొత్త షెడ్యూల్ ఇదే నెలలో హైదరాబాద్ లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. దానికి సంబంధించి పనుల్లో టీమ్ బిజీ అవుతుంది. ఇక రిలీజ్ ఇప్పటికే ఫిక్స్ అయిన సంగతి తెలిసిందే.

# బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే?



సెప్టెంబర్ ప్రారంభం నుంచి బంగారం ధరలు కొంత ఆశాజనకంగానే ఉన్నాయి. నిన్న స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు.. ఈ రోజు (మంగళవారం) ఉలుకుపలుకు లేకుండా స్థిరంగా ఉన్నాయి. దీంతో ధరల్లో ఎలాంటి మార్పు జరగలేదు. ఈ కథనంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయని వివరంగా తెలుసుకుందాం. విజయవాడ, హైదరాబాద్‌లలో సెప్టెంబర్ 3న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. దీంతో గోల్డ్ రేటు ఈ రోజు రూ. 250 (22 క్యారెట్స్ 10 గ్రా), రూ. 270 (24 క్యారెట్స్ 10 గ్రా) తగ్గింది. దీంతో ఈ ప్రాంతాల్లో తులం బంగారం ధర రూ. 66700 %ఒ% రూ. 72770 వద్ద ఉన్నాయి. ఇదే ధరలు బెంగళూరు, ముంబై, గుంటూరు, ప్రొద్దుటూరు, వైజాగ్‌లలో కూడా ఉంటాయి. ఇక చెన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ కూడా గోల్డ్ రేటు స్థిరంగా ఉంది. కాబట్టి చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రా గోల్డ్ రేటు రూ. 66700, 24 క్యారెట్ల 10 గ్రా బంగారం ధర రూ. 72770గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో పసిడి ధరలు రూ.66850 (22 క్యారెట్స్ 10గ్రా), రూ.72920 (24 క్యారెట్స్ 10గ్రా) వద్ద ఉన్నాయి. నిన్న స్వల్పంగా తగ్గిన పసిడి ధర ఈ రోజు స్థిరంగా ఉంది. దీన్ని బట్టి చూస్తే దేశంలో దాదాపు అన్ని ప్రధాన నగరాల్లోనూ గోల్డ్ రేట్లు స్థిరంగా ఉన్నాయని తెలుస్తోంది. వెండి ధరలు ...దేశంలో బంగారం ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ.. వెండి ధరలు మాత్రం కొంత తగ్గాయి. కాబట్టి నేడు కేజీ సిల్వర్ రేటు రూ. 90900 వద్ద ఉంది. దీన్ని బట్టి చూస్తే.. వెండి రేటు నిన్నటి కంటే ఈ రోజు రూ. 100 తగ్గింది. ఇదే ధరలు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కూడా ఉంటాయి.

# ప్రకృతి బీభత్సం.. ఆర్థిక నష్టం..!



దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు ఆయా ప్రాంతాలను ముంచెత్తుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల వర్షం బీభత్సానికి వంతెనలు కూలిపోయాయి. రోడ్లు ఛిద్రం అయ్యాయి. వీధుల్లో బోట్లు ప్రత్యక్షమయ్యాయి. పంటలు కొట్టుకుపోయాయి. రవాణా నిలిచిపోయింది. ఇళ్లల్లో నీరు చేరింది. ఏటా కురిసే ఇలాంటి అకాల వర్షాలకు దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ప్రభావం చెందుతోంది. కేవలం వర్షం వల్ల ఏర్పడే వరదలే కాకుండా, తుఫానులు, కరవులు, భూకంపాలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, హిమానీనదాలు ముంచెత్తడం వంటి ఎన్నో విపత్తులు ఆర్థిక వ్యవస్థను వెనక్కి లాగుతున్నాయి. ప్రకృతి విపత్తులు ఏర్పడినపుడు స్థానిక ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, యువత సహకారం అందుతున్నప్పటికీ తిరిగి స్థానికంగా ఆర్థిక వ్యవస్థ కొలుకోవాలంటే చాలా సమయం పడుతుంది. చిరు వ్యాపారులు తీవ్ర అప్పుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. దేశ జీడీపీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు అకాల వర్షాలకు తీవ్రంగా ప్రభావితం చెందుతాయి. ఏటా పత్తి, మిరప, పనుపు..వంటి పంట ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ప్రకృతి విపత్తులతో పంట నష్టం జరిగి ఎగుమతులు తగ్గిపోయే ప్రమాదం ఉంది. గతంలో సంభవించిన ప్రకృతి విపత్తుల వల్ల దేశంలో ఏ మేరకు నష్టం వాటిల్లిందో భారతీయ స్టేట్ బ్యాంక్ గతంలో పరిశోధన పత్రాన్ని విడుదల చేసింది. అందులోని వివరాల ప్రకారం.. 2021 వరకు దేశంలో 756 అతి తీవ్ర ప్రకృతి విపత్తులు ఏర్పడ్డాయి. దాంతో రూ.12.08 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. వరదల వల్ల రూ.7.2 లక్షల కోట్లు, తుఫానుల వల్ల రూ.3.7 లక్షల కోట్లు, కరవుల వల్ల రూ.54 వేలకోట్లు, భూకంపాలు రూ.44 వేలకోట్లు, తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల రూ.4,197 కోట్లు, హిమానీనదాలు ముంచెత్తడం వల్ల రూ.1,678 కోట్ల నష్టం ఏర్పడింది. ప్రకృతి విపత్తుల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో దేశ ఆదాయం తిరిగి వెంటనే పుంజుకునేలా ఇరు ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని చెబుతున్నారు.

# నిస్సాన్ ...వరద బాధిత కస్టమర్లకు ఉచిత సేవలు

దేశంలోని వివిధ ప్రాంతాల్లో వరదల వల్ల నష్టపోయిన వినియోగదారుల కోసం నిస్సాన్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రత్యేక సహాయక చర్యలు ప్రకటిం చింది. వరదలతో సతమవుతున్న కంపెనీ వినియోగదారులకు ఉచితంగా తమ వాహనాల కోసం రోడ్‌సైడ్ అసిస్టెన్స్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని కంపెనీ కస్టమర్లకు సహాయం చేయడానికి ప్రత్యేకంగా నిస్సాన్ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసింది. వరదల్లో చిక్కుకున్న వాహనాలను సమీపంలోని కంపెనీ సర్వీస్ వర్క్‌షాప్‌కు తీసుకెళ్లడానికి వీలుగా ఉచిత రోడ్‌సైడ్ అసిస్టెన్స్ (ఆర్ఎస్ఏ) సేవలను ప్రారంభించింది. దాంతోపాటు బీమా వాహనాలకు క్లెయిమ్ ప్రాసెస్ ఫీజు రూ.1000 మినహాయించినట్లు పేర్కొంది. బీమా క్లెయిమ్ చేయాలనుకునే కస్టమర్లపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే కంపెనీ లక్ష్యమని తెలిపింది. ఈ సందర్భంగా నిస్సాన్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ వత్స మాట్లాడుతూ..'దేశవ్యాప్తంగా వరదలు ముంచెత్తుతున్నాయి. దాంతో కంపెనీ కస్టమర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. వినియోగదారులకు సహాయం చేయడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. అందుకోసం ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్(1800 209 3456)ను ఏర్పాటు చేశాం. కస్టమర్లు సత్వర చర్యల కోసం ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలి' అన్నారు. వరద బాధిత కస్టమర్లకు నిస్సాన్ మోటార్ ఇండియా ఇంజిన్ ఆయిల్ / ఆయిల్ ఫిల్టర్ రీప్లేస్‌మెంట్‌పై 10%, ఫ్లోర్ కార్పెట్ రీప్లేస్‌మెంట్‌పై 10% ప్రత్యేక రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించింది. దాంతోపాటు వరద ప్రభావిత వాహనాలన్నింటికీ కంపెనీ సర్వీస్ వర్క్‌షాప్‌ల్లో ఫిట్‌నెస్ టెస్ట్ వివరాలు అందిస్తామని పేర్కొంది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188